TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

మంచిమాట

నోరు విప్పేవరకూ మాటపైన పెత్తనం మనదే. నోరు జారితే ఆ మాటే మనపైన పెత్తనం చేస్తుంది.

మల్కాజిగిరి | సంపుటి : 01 సంచిక : 11 | బుధవారం, ఫిబ్రవరి 11, 2026, | పేజీలు - 08 వెల : 4/-

# నేడే మున్సిపల్ ఎన్నికలు

## పురపోరుకు సర్వం సిద్ధం – కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యల తప్పవని డీజీపీ వార్నింగ్

**- ఎన్నికల నిర్వహణకు భారీ బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసు విభాగం**

**- ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని డీజీపీ శివధర్ రెడ్డి హెచ్చరిక**

**హైదరాబాద్ :**తెలంగాణ రాష్ట్రంలో బుధవారం మున్సిపల్ ఎన్నికలు జరగను న్నాయి. ఎన్నికల నిర్వహణకు పోలీసు విభాగం భారీ బందోబస్తు ఏర్పాటు చేసింది. ఓటింగ్ ప్రశాంతంగా జరిగేందుకు పెద్ద ఎత్తున బలగాలను అప్రమత్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 7 మున్సిపల్ కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీల్లో ఎన్నికలు నిర్వహి ంచేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అధికారులు వెల్లడిం చారు. హైదరాబాద్ మినహా అన్ని ప్రాంతాల్లో ఎన్నికల ప్రవర్తనా నియమావళి కోడ్ అమలులో ఉందని డీజీపీ శివధర్ రెడ్డి స్పష్టం చేశారు. 20 అంతరాష్ట్ర చెక్‌పోస్టులు ఏర్పాటు : మున్సిపల్ ఎన్నికల పోలింగ్ జరుతున్న నేపథ్యంలో అక్రమ రవాణాను అరికట్టేందుకు పోలీసు శాఖ సరిహద్దులపై ప్రత్యేక దృష్టి పెట్టింది. పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో 20 అంతరాష్ట్ర చెక్‌పోస్టులను ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ సరిహ ద్దులో 8, మహారాష్ట్రలో 5, కర్ణాటకలో 5, ఛత్తీస్‌గఢ్ లో 2 చెక్‌పోస్టుల ఏర్పాటు చేశారు. వీటితో పాటు రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో మరో 55 అంతర్గత చెక్‌పోస్టులను సైతం ఏర్పాటు చేసి వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు.మున్సిపల్ ఎన్నికలకు




ఏర్పాట్లు పూర్తి – కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు : డీజీపీ శివధర్ రెడ్డి ముందస్తు చర్యలు తీసుకున్నాం : ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుండి నిఘా వర్గాలు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నా యని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. తనిఖీల్లో ఇప్పటివరకు నగదుతో పాటు ఇతర వాటిలో రూ.3.09 కోట్ల విలువైన సొత్తును స్వాధీనం చేసుకున్నారు. అందులో రూ.1.29 కోట్ల నగదు, రూ.1.21 కోట్ల విలువైన మద్యం, 15.7 లక్షల విలువైన డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. నిబంధనలు ఉల్లం ఘించిన వారిపై ఇప్పటివరకు 142 ఎంసీసీ కేసులను నమోదు చేశామని ఆయన వివరించారు. ఎన్నికల సమయంలో ఎటువ ంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని వివరించారుకంట్రోల్ రూమ్ నుంచి ప్రత్యక్షంగా పర్యవేక్షణ : ఎన్నికల కోడ్ అమలు వచ్చిన తర్వాత 1,183 లైసెన్స్‌డ్ ఆయుధాలను స్వాధీనం చేసుకుమని డీజీపీ అన్నారు. సమస్యాత్మక వ్యక్తులుగా గుర్తించిన 4,318 మందిని మంచి ప్రవర్తన కోసం బైండ్ ఓవర్ చేశామని, పాత కేసుల్లో పరారీలో ఉన్న వారిపై 398 నాన్-బెయిలబుల్ వారెంట్లు జారీ చేశామని డీజీపీ స్పష్టం చేశారు. ఎన్నికల పర్యవేక్షణ కోసం 181 ఫ్లయింగ్ స్క్వాడ్స్, 167 స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్స్ నిరంతరం విధుల్లో ఉంటునున్నారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 8,203 పోలింగ్ స్టేషన్లలో భద్రత కోసం స్థానిక పోలీసులతో పాటు ఇతర శాఖల నుంచి అదనంగా 3,000 మంది బలగాలు విధులు నిర్వహిస్తున్నారని వెల్లడించారు. పోలింగ్ ప్రక్రియలో పారదర్శకతను పెంచేందుకు ఎలాంటి అక్రమాలకు తావులేకుండా ఉండేందుకు అన్ని పోలింగ్ కేంద్రాల్లో 100% వెబ్‌కాస్టింగ్ సౌకర్యాన్ని పోలీసులు ఏర్పాటు చేశామని, దీని వల్ల ప్రతి పోలింగ్ కేంద్రాన్ని కంట్రోల్ రూమ్ నుంచి ప్రత్యక్షంగా పర్యవేక్షించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

## మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో విజయం మాదే

**ఖమ్మం:** రాష్ట్రంలో జేరుగనున్న మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆయన ఖమ్మంలో మీడియాతో మాట్లాడుతూ.. గత కేసీఆర్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూనే, ప్రస్తుత ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజల ముందుంచే ప్రయత్నం చేశారు.కాంగ్రెస్ విజయం తధ్యంరాష్ట్ర వ్యాప్తంగా (ఫిబ్రవరి 11) జరగనున్న 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్ల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 80 శాతం స్థానాలను కైవసం చేసుకుంటుందని



మంత్రి ధీమా వ్యక్తం చేశారు. గడిచిన రెండేళ్లలో ఇచ్చిన ప్రతి మాటను నెరవేర్చామని, అందుకే ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థులను దీవించబోతున్నారని ఆయన పేర్కొన్నారు.ఆర్థిక క్రమశిక్షణ – ప్రజా సంక్షేమంగత బీఆర్‌ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని 8 లక్షల 19 వేల కోట్ల అప్పుల్లో ముంచిందని పొంగులేటి విమర్శించారు. ప్రస్తుతం నెలకు 6,300 కోట్ల రూపాయలు కేవలం అప్పుల జమకే కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ అభివృద్ధి, సంక్షేమం కుంటుపడకుండా చూస్తున్నామన్నారు.వరి వేస్తే ఉరి అనిన కాలం పోయి, నేడు మద్దతు ధరతో పాటు బోనస్ ఇస్తున్నామని గుర్తుచేశారు. విద్యార్థుల కోసం డైట్, కాస్మెటిక్ ఛార్జీల పెంపుతో పాటు ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణం చేపడుతున్నామన్నారు.ఇందిరమ్మ ఇళ్లు – గృహ నిర్మాణ పథకంగత పాలనలో దొరలు బొమ్మలు చూపించారు తప్ప ఇళ్లు ఇవ్వలేదు' అని విమర్శిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే పార్టీలకు అతీతంగా 4.5 లక్షల ఇళ్లు మంజూరు చేసిందని మంత్రి పొంగులేటి చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగంగా జరుగుతోందని, పట్టణాల్లో ఇళ్ల స్థలాలు లేని పేదల కోసం +౦3 ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని చెప్పారు.

## మా తల్లి పెట్టిన పేరు మార్చడానికి మీరెవరు

**హైదరాబాద్, ఫిబ్రవరి 10:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి(తీ)వ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. తన పేరును మార్చి పిలుస్తున్నారని ఫైర్ అయ్యారు. 'మీరు రేవంత్ ఖాన్ అని మార్చుకోండి.. మాకు అభ్యంతరం లేదు. కానీ.. మా తల్లి పెట్టిన పేరు మార్చడానికి మీరెవరు? మాపై వ్యక్తిగత విమర్శలు సరికాదు. మీకు దెయ్యాలు.. దేవతల్లా కనపడవచ్చు. మజ్లిస్‌తో మీరు కాపురం చేసినన్నాళ్లూ.. మేం నిప్పులు పోస్తాం' అని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు.తెలంగాణలో అన్ని స్థానాల్లో ఎంఐఎం ఎందుకు పోటీ చేయలేదని కేంద్ర మంత్రి ప్రశ్నించారు. తాను ఎవ్వరికీ దత్తపుత్రుడ్ని కాదని ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. మాజీ సీఎం కేసీఆర్, ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి మధ్య ఏవైనా విభేదాలుంటే వారే తేల్చుకోవాలని, తనను మధ్యలో లాగడం ఎందుకని ప్రశ్నించారు. తన గురించి తప్పుగా మాట్లాడటం సరికాదన్నారు.సీఎం రేవంత్ రెడ్డి.. కేసీఆర్‌ను అరెస్ట్ చేయకుండా కిషన్ రెడ్డి పేరు మారుస్తానని అంటున్నారని కేంద్ర మంత్రి మండిపడ్డారు. కేసీఆర్‌ను అరెస్ట్ చేస్తే కేంద్ర ప్రభుత్వం అడ్డురాకుండా చూసే బాధ్యత తనదని స్పష్టం చేశారు. సోనియా గాంధీ, రాహుల్, ప్రియాంక గాంధీ.. ఒక్క రోజూ కేసీఆర్‌కు వ్యతిరేకంగా మాట్లాడలేదని విమర్శించారు. తామెప్పుడూ బీఆర్‌ఎస్‌తో కలవలేదని తేల్చిచెప్పారు. గతంలో కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలు.. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కలిసి పోటీ చేశాయని గుర్తుచేశారు. ఇప్పుడేమీ చేయలేక తనపై ఆడి పోసుకుంటున్నారని మండిపడ్డారు.



కేసీఆర్‌పై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత రేవంత్ రెడ్డిదా? కిషన్ రెడ్డిదా.? అనేది తెలంగాణ సమాజం ఆలోచించాలన్నారు.మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయమని కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. తలాతోకా లేకుండా రేవంత్ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి స్థానంలో ఉంటూ రెండేళ్లుగా మాటలతో కాలయాపన చేశారని.. ఏం చేస్తారో చేతల్లో చూపించాలన్నారు. ఇచ్చిన మాటపై నిలబడే శక్తి లేకపోతే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మక్తల్ బీజేపీ అభ్యర్థి మహదేవప్ప మృతికి సీఎం రేవంత్ బాధ్యత వహించాలన్నారు. ఎన్నికల సంఘం విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కిషన్ రెడ్డి కోరారు.

## అసోంలో 2.4 లక్షల ఓట్లు తొలగింపు

**అసోం :** అసోంలో 2.4 లక్షల ఓట్లను తొలగిస్తూ ఈసీ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు కొత్త ఓటర్ల జాబితాను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. అసోంలో ఎన్నికల సంఘం స్పెషల్ రివిజన్ (ఎస్ఆర్) నిర్వహించిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలోని 126 అసెంబ్లీ నియోజ కవర్గాల్లో ఎస్ఆర్ నిర్వహించి తాజా జాబితా విడుదల చేసింది. దీని ప్రకారం రాష్ట్రంలో మొత్తం 2,49,58,139 మంది ఓటర్లున్నారు. ఇంతకుముందు ఉన్న 2,52,01,624 మంది ఓటర్లలోంచి 2,43,485 మందిని తొలగించింది. తాజా జాబితా ప్రకారం అసోంలో 1,24,82,213 మంది పురుష ఓటర్లు, 1,24,75,583 స్త్రీ ఓటర్లు, 343 మంది ఇతర ఓటర్లు ఉన్నారు. మొదట ఇంటిగ్రేటెడ్ ఓటర్ల జాబితాను గత ఏడాది డిసెంబర్ 27న ప్రకటించారు. అంతకుముందు నవంబర్ 22 నుంచి డిసెంబర్ 20 వరకు ఇంటింటికీ తిరిగి ఓటర్ జాబితా సర్వే నిర్వహించారు. ఇందులో సరైన ధృవపత్రాలు లేని వారు, మరణించిన వారు, అలాగే రెండు లేదా అంతకంటే ఎక్కువ ఓట్లు కలిగి ఉన్నవారి పేర్లను జాబితా నుంచి తొలగించారు. డిసెంబర్ 27న డ్రాఫ్ట్ ప్రకటించిన తర్వాత మార్పులు, , అభ్యంతరాలకు ఓటర్లకు జనవరి 22 వరకు సమయమిచ్చారు.

## ముఖ్యమంత్రి ఇప్పటికైనా నిజాలు చెప్పాలి

**హైదరాబాద్:** మున్సిపల్ బూతుల వర్షం ఆగిపోవడం సంతోషంగా ఉందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారం చూశాక.. పార్టీ గుర్తులు లేకుండా ఎన్నికలు జరిగితే బాగుండేదని కవిత అభిప్రాయ పడ్డారు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలో మంచినీరు, పారిశుధ్యం లోపిస్తోం దని, ఈ అంశాలపై ఎన్నికల ప్రచారంలో చర్చ జరగలేదని ఆమె



వ్యాఖ్యానించారు. మున్సిపల్ ఎన్నికల్లో మంచి వ్యక్తులను ఎన్నుకోవాలని ప్రజలకు సూచించారు.కేవలం సిద్ధిపేట మున్సిపాలిటీకి మాత్రమే నిధులు మంజూరు అయ్యాయని.. హరీష్ రావు, ముఖ్యమంత్రికి మధ్య ఏముందో అర్థం చేసుకోవాలని కవిత అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంపద సృష్టించకుండా.. ఆస్తులను అమ్ముతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే బడ్జెట్‌లో అన్ని వర్గాలకూ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. 50 శాతం మంది రైతులకు ఇంకా రుణమాఫీ చేయలేదని వెల్లడించారు. రుణమాఫీపై చర్చకు తాము సిద్ధమని.. సచివాలయాలనికి రమ్మంటారా.. ముఖ్యమంత్రి సొంత జిల్లాకు రమ్మంటారా అంటూ ప్రశ్నించారు. ముఖ్యమంత్రి ఇప్పటికైనా నిజాలు చెప్పాలన్నారు.ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కకు జాగృతి తరపున వినతి పత్రం అందిస్తామని కవిత తెలిపారు. లేబర్ కోడ్‌కు వ్యతిరేకంగా 12వ తేదీన బంద్‌కు జాగృతి మద్దతు ఇస్తోందని వెల్లడించారు. ఈ క్రమంలోనే ఎంఐఎం పార్టీ పొద్దు తిరుగుడు పువ్వులా.. ఎవరు అధికారంలో ఉంటే వారి వెంట ఉంటుందని సెటైర్లు వేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో రాయల తెలంగాణకు ఒవైసీ బ్రదర్స్ మద్దతు ఇచ్చారని, రేవంత్ రెడ్డి ఆర్ఎస్ఎస్ మనిషి అన్న ఒవైసీ.. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు సపోర్ట్ చేశారని కవిత విమర్శించారు.

## సంస్కృతి, ప్రగతికి చిహ్నంగా బస్తర్

**న్యూ ఢిల్లీ :** ఒకప్పుడు మావోయిస్టుల కంచుకోటగా ఉన్న బస్తర్, ఇప్పుడు గొప్ప సంస్కృతి, ప్రగతి, ఆత్మవిశ్వాసానికి చిహ్నంగా మారిందని ప్రధాని మోదీ అన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో ఫిబ్రవరి 7 నుంచి 9 వరకు జరిగిన 'బస్తర్ పండమ్' పండుగపై ఆయన ప్రశంసలు కురిపించారు. ఈ పండుగ బస్తర్ ప్రాంతపు గొప్ప సంస్కృతి, సంప్రదాయాలు, గిరిజన వారసత్వాన్ని అద్భుతంగా ప్రదర్శించిందని కొనియాడారు. ఒకప్పటి మావోయిస్టు కేంద్రం నేడు శాంతికి నిలయంగా మారిందని



పేర్కొన్నారు.భారతదేశ సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించడంలో, స్థానిక సమాజాలను బలోపేతం చేయడంలో బస్తర్ పండమ్ వంటి పండుగలు కీలక పాత్ర పోషిస్తాయని సోషల్ మీడియా వేదికగా మోదీ కొనియాడారు."గతంలో బస్తర్ అనగానే మావోయిజం, హింస, వెనుకబాటుతనం గుర్తుకు వచ్చేవి. కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. నేడు బస్తర్ ప్రాంతం అభివృద్ధి సాధిస్తోంది. స్థానిక ప్రజల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతోంది. ప్రాంతం భవిష్యత్ శాంతి, ప్రగతి, సాంస్కృతిక గర్వంతో నిండి ఉండాలని నేను కోరుకుంటున్నాను."– ప్రధాని మోదీహింస నుంచి విముక్తి!మరోవైపు కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా బస్తర్ పండమ్?ను ప్రశంసించారు. బస్తర్ ఇప్పుడు తన సంస్కృతి, వారసత్వంతో ముందుకు సాగుతూ, అభివృద్ధి చెందిన భారతదేశానికి రాయబారిగా ఎదుగుతోందని అన్నారు. జగదల్‌పూర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, గిరిజనులకు అవార్డును పంపిణీ చేసి, వారితో ముచ్చటించారు. ఈ సందర్భంగా, వామపక్ష తీవ్రవాదుల భయం, హింస నుంచి బస్తర్ ప్రజలు విముక్తి పొందుతున్నారని ఆయన అన్నారు.బస్తర్ పండమ్ విశేషాలుఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం ఈ బస్తర్ పండమ్ పండుగను నిర్వహించింది. ఇందులో బస్తర్ సంప్రదాయ హస్తకళలు, గిరిజన కళలు, జానపద వస్త్రధారణ, స్థానిక ఉత్పత్తులను ప్రదర్శించింది. వీటిని చూసేందుకు ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చారు. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభించిన ఈ ఉత్సవం, గిరిజనలు హస్తకళలు, స్థానిక వంటకాలు, సంప్రదాయ గిరిజన నృత్యాలు, జానపద గీతాల ద్వారా బస్తర్ వైభవాన్ని చాటిచెప్పాయి.

## శ్రీశైలంలో శివస్వాములపై పోలీసుల దాడి లాఠీలతో బాదేశారు



**శ్రీశైలం :** శివరాత్రి సమీపిస్తున్న వేళప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీశైలం లో అమానుష ఘటన చోటు చేసుకుంది. శివస్వాములపై పోలీసులు లాఠీలతో విరుచుకుపడ్డారు. ఉదయం నుంచి పడిగాపులు కాస్తున్న భక్తులను గంటల కొద్ది క్యూలో నిలిపి వేయడమే కాకుండా.. దర్శనం కోసం వచ్చిన శివస్వాములపై లాఠీతో దాడికి తెగబడ్డారు.శ్రీశైలం ఆలయ సిబ్బంది నిర్వహణ లోపంతో సోమవారం గందరగోళం నెలకొంది. సిబ్బంది నిర్వహణ లోపంతో క్యూ లైన్లలో గంటల తరబడి నిల్చున్న శివస్వాములు ఒక్కసారిగా దర్శనం కోసం ఎగబడ్డారు. దాంతో, వారిని అదుపు చేసేందుకు పోలీసులు లాఠీలకు పని చెప్పారు. భక్తులు, శివస్వాములను భయభ్రాంతులకు గురి చేస్తూ.. చితకబాదారు. పోలీసులు శివస్వాములపై దాడి చేయడాన్ని పలువురు ఖండించారు. సిబ్బందిని వదిలేసి తమపై దాడికి పాల్పడడం హేయమైన చర్య అని శివస్వాములు పోలీసులపై మండిపడ్డారు. ఈ ఘటనపై సర్వత్రా నిరసనలు వ్యక్తమవుతున్నాయి.

## ఢిల్లీలో కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తో సీఎం చంద్రబాబు భేటీ

**ఢిల్లీ, ఫిబ్రవరి 10:** ఢిల్లీ పర్యటనలో ఉన్న ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో భేటీ అయ్యారు. రాష్ట్రంలో వ్యవసాయం సహా అనుబంధ రంగాల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపై కేంద్ర మంత్రితో సీఎం చర్చించారు.పథకం కింద ఏపీ కమ్యూనిటీ మేనేజ్డ్ నేచురల్ ఫార్మింగ్‌ను విస్తరించడానికి నిధులు విడుదల



చేయాలని చంద్రబాబు కోరారు. 2024–25 సంవత్సరానికి సంబంధించి రూ.216 కోట్లు ఇవ్వాలని చంద్రబాబు విన్నవించారు.వీటికి.. చేయూతనివ్వడి: సీఎం చంద్రబాబుఆంధ్రప్రదేశ్‌లో కొబ్బరి సాగు అభివృద్ధి చేయడానికి రూ.200 కోట్ల మేర సాయం చేయాలని సీఎం చంద్రబాబు కేంద్రమంత్రిని కోరారు. కోకోనట్ ప్రాసెసింగ్ పార్క్ ఏర్పాటు, కర్ణాటక తరహాలో మోడ్రన్ టెండర్ కోకోనట్ మార్కెట్ల ఏర్పాటు, కొబ్బరి రైతులకు అధునాతన పద్ధతులపై శిక్షణ, నర్సరీల విస్తరణకు సహకరించాలని సీఎం విజ్ఞప్తి చేశారు. ఏపీలో మఖానా డెవలప్‌మెంట్ బోర్డు ఏర్పాటు చేయాలని, కొల్లేరు సరస్సు ప్రాంతంలో 50వేల ఎకరాల్లో మఖానా సాగుకు అనుకూల వాతావరణం ఉందని, అవసరమైన ప్రోత్సాహకాలు ఇవ్వాలని సీఎం.. కేంద్రమంత్రికి విజ్ఞప్తి చేశారు.అన్నింటికీ అండగా ఉంటాం: కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌దేశ వ్యవసాయ రంగంలో ఏపీ వాటా 10 శాతం ఉందని కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈ సందర్భంగా తెలిపారు. రాష్ట్రంలో జీడిపప్పు, కాఫీ, కోకో, కొబ్బరి ఎక్కువగా పండుతోందని, రైతులకు మద్దతు ధర దక్కేలా చూస్తామన్నారు. ఆత్మనిర్భర్ భారత్ లక్ష్య సాధనలో ఏపీ పాత్ర కీలకమన్నారు. ఏపీ వ్యవసాయాభివృద్ధికి కేంద్రం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఇందు కోసం కేంద్రం ప్రత్యేక బృందాన్ని నియమించిందని చెప్పారు. కేంద్ర పథకాలు, సాంకేతికత విషయంలో ఏపీకి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. మత్స్యరంగం, పశుపోషణ అభివృద్ధికి సాయం చేస్తున్నట్టు చెప్పారు. సేంద్రియ సాగు, పామాయిల్ ఉత్పత్తిలో ఏపీ బాగా పనిచేస్తోందన్నారు. సేంద్రియ సాగు విస్తరణకు అన్ని విధాలుగా సాయం చేస్తామని కేంద్రమంత్రి, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి హామీ ఇచ్చారు. అనంతరం కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్.. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుతో జరిపిన వివరాల్ని సోషల్ మీడియా మాధ్యమం 'ఎక్స్'ఖాతాలో ఫొటోలతో సహా వెల్లడించారు.

# మున్సిపల్ ఎన్నికల సర్వం సన్నద్ధం

**- విధి నిర్వహణకు తరలిన ఎన్నికల సిబ్బంది..**











**నమస్తే భారత్ షాద్ నగర్ ఫిబ్రవరి10:** షాద్ నగర్ లో మున్సిపాలిటీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎన్నికల అధికారులు సంసిద్ధమయ్యారు.. ఇందుకోసం అన్ని ఏర్పాట్లు చేసుకొని విధి నిర్వహణకు తరలుతున్నారు.. జిల్లా ఎన్నికల అథారిటీ అధికారి, మున్సిపల్ కమిషనర్ సునీతా రెడ్డి ఆధ్వర్యంలో విధుల కేటాయింపు జరిగింది. 28 వార్డులకు సంబంధించి 53, 403 ఓటర్లకు గాను 76 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ ఎన్నికల అధికారిని సునీతా రెడ్డి తెలిపారు. 300 మందికి పైగా పీవోలు, ఏపీవోలు, ఇతర సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. మంగళవారం ఆర్డీవో సరిత సమక్షంలో విధుల కేటాయింపులు జరిగాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఎన్నికల సిబ్బంది బాక్సులు తీసుకొని ఎన్నికల విధినిర్వాహణకు సమాయత్తమయ్యారు. మరోవైపు పోలీసులు కూడా 28 వార్డుల్లోనూ భారీ బందోబస్తుకు ఏర్పాటు చేస్తున్నారు. డిసిపి శిరీష ఆధ్వర్యంలో 200 మందికి పైగా పోలీసులు వార్డుల వద్ద బందోబస్తు నిర్వహించనున్నారు. మున్సిపాలిటీలో సమస్యాత్మక వార్డులపై ప్రత్యేక దృష్టి పెట్టారు. మున్సిపాలిటీలో ఆరు వార్డులను సమస్య సమస్యాత్మక వార్డులుగా గుర్తించినట్లు తెలుస్తోంది. ఎన్నికల ప్రక్రియను బందోబస్తును స్థానిక ఎసిపి లక్ష్మీనారాయణ ఉదయం పరిశీలించారు.. ఎన్నికలను సక్రమంగా నిర్వహించేందుకు ఎన్నికల అధికారుల సూచనల మేరకు స్థానిక అధికారులు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నారు.

## ఆంధ్రజ్యోతి రిపోర్టర్ సురేందర్ బర్త్‌డేకార్యక్రమంలో పాల్గొన్న,సత్య శ్రీనివాసులు,రాజులఆసిరెడ్డి



**నమస్తే భరత్,,,,10/2/2026/నారాయణపేట జిల్లా** ఆంధ్రజ్యోతి రిపోర్టర్ సురేందర్ అన్న గారి మరియు మెడికల్ మధు గార్ల జన్మదినం సందర్భంగా వారిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియ చేసిన తెరాస సీనియర్ నాయకులు రాజుల ఆశీరెడ్డిగారు, మహిపాల్ రెడ్డి గారు బీజేపీ నాయకులు సత్య శ్రీను గారు మరియు మిత్రబృందం పాల్గొన్నారు

# ఫిబ్రవరి పనెండు న జరిగే దేశవ్యాప్త సార్వతీక సమ్మెను జయప్రదం చేయండి

**- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ రాజు నాయక్**



**వార్త పత్రిక షాద్ నగర్ ఫిబ్రవరి10:** ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ రాజు అన్నారు మంగళవారం నాడు స్థానిక దేవి గ్రాండ్ హోటల్లో కార్మిక సంఘాలు ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 12వ తేదీన జరుగు దేశ వ్యాపిత సమ్మెలో కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులతో పాటు విద్యార్థులు, యువజనలు, మహిళలు, మేధావులు, సామాజిక తరగతులు భాగస్వాములు కావాలని కోరారు. మన దేశ స్వాతంత్ర్యాన్ని ,సార్వభౌమత్వాన్ని అమెరికాకు తాకట్టు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని అందులో భాగంగానే 500 బిలియన్ డాలర్ల వ్యాపారం జరుగుతుందని ప్రకటించారని అన్నారు. రష్యా నుండి చమురు కొనుగోలు ఆపి అమెరికా చెప్పిన విధంగా కొనుగోలు చేయాలని ఒత్తిడి చేస్తే కేంద్ర ప్రభుత్వం అంగీకరించడం అన్యాయమని అన్నారు. ఒకవైపు ఆత్మనిర్భర భారత్ గురించి చెబుతూనే మరోవైపు భారత దేశంలోకి వచ్చే వస్తువులపై సంకాలను పూర్తిగా తొలగించడం ఈ దేశ కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, ప్రజల జీవితాలను విదేశీ కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టడమేనని అన్నారు.ఈ ఒప్పందం అమలు అయితే అమెరికా నుండి మొక్కజొన్న, పత్తి, సోయాబీన్ తదితర పంటలు, పాలు, పాల పదార్థాలు ఎలాంటి దిగుమతి సుంకాలు లేకుండా పెద్ద ఎత్తున మన దేశంలోకి దిగుమతి అవుతాయి. అమెరికాలో వ్యవసాయ రంగానికి అక్కడి ప్రభుత్వం 50% సబ్సిడీ ఇస్తుంది. మన మనదేశంలో మన వ్యవసాయ రంగానికి భారత ప్రభుత్వం 3% శాతం మాత్రమే సబ్సిడీ ఇస్తుంది. మన దేశ వ్యవసాయ ఉత్పత్తి ఖర్చులతో పోల్చితే అమెరికా వ్యవసాయ ఉత్పత్తి ఖర్చులు చాలా చౌక. చౌకగా ఉత్పత్తి అయిన అమెరికా వ్యవసాయ ఉత్పత్తులు ఈ ఒప్పందంతో మనదేశంలోకి విచ్చలవిడిగా వస్తాయి. మన రైతాంగం పండించిన పంటలు అమ్ముకునే దారి లేక దివాళా తీస్తారు. 65% జనాభా ఆధారపడి ఉన్న మన వ్యవసాయ రంగం దివాళా తీస్తుంది. మన దేశం నుండి అమెరికాకు ఎగుమతి అయ్యే వస్తువుల పైన 18 శాతం పన్నులు అమెరికా విధిస్తుంది. మనదేశంలోకి దిగుమతులు ఇబ్బడి ముబ్బడిగా వస్తాయి.తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీను నాయక్ మాట్లాడుతూ రైతులు పండించే పంటలకు ఎరువుల మీద సబ్సిడీలు తగ్గించి ఎరువులు ధరలు పెంచుతున్నది. 2026-27 కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ లో ఎరువులపై సబ్సిడీ తగ్గించింది. విత్తన చట్టం, విద్యుత్ చట్టాలలో మార్పులు చేస్తున్నది. విత్తనంపై రైతు హక్కు కోల్పోతాడు. విద్యుత్ చట్టం 2025 ద్వారా స్మార్ట్ మీటర్లు అమల్లోకి వస్తాయి. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఉండదు. గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించే మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం 2005ను రద్దుచేసి, పేదలకు ఉపాధి లేకుండా చేసే 2025 విబి- జీ రామ్ జి చట్టాన్ని తీసుకువచ్చింది. కేంద్రం 90 శాతం నిధులను 60 శాతానికి తగ్గించింది. ఈ విధానాలకు నిరసనగా గ్రామ గ్రామాన నరేంద్ర మోడీ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దిష్టిబొమ్మలు దహనం చేయాలని, లేబర్ కోడ్లు రద్దు చేయాలని కోరుతూ కార్మిక వర్గం నిర్వహించే దేశవ్యాప్త సమ్మెను గ్రామ, గ్రామాన నిరసన ప్రదర్శనలు, ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ శివ ఎన్పిఆర్డి సంఘం జిల్లా అధ్యక్షులు భుజంగారెడ్డి రాజు నాయక్ ఆవాజ్ సంఘం నాయకులు మహమ్మద్ బాబు మహిళా సంఘం నాయకురాలు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవాన్ని జయప్రదం చేయండి

**- మర్కం వరలక్ష్మీ దేవి,ఏటిఏ రాష్ట్ర మహిళా కార్యదర్శి**



**నమస్తే భారత్ భద్రాచలం ఆర్ సి రిపోర్టర్ కోట దిలీప్.:** భద్రాచలం ,రాజుపేట కాలనీ నందు ఏ టీ ఏ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు తోలెం సుజాత అధ్యక్షతన ఏర్పాటైన సమావేశంలో రాష్ట్ర మహిళా కార్యదర్శి మర్కం వరలక్ష్మీదేవి గారు ముఖ్య అతిథిగా పాల్గోని మాట్లాడుతూ .. ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ మహిళా విభాగం ఆధ్వర్యంలో మార్చి 8న , భద్రాచలం గిరిజన అభ్యుదయ భవనం నందు నిర్వహించే మహిళా దినోత్సవాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.మహిళాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని,స్త్రీ అభివృద్ధే దేశ అభివృద్ధిగా నేడు సమాజం ఉందన్ని, ప్రతి రంగంలో పురుషులతో సమానంగా భాగస్వామ్యం ఉండాలని, మహిళలకు ప్రత్యేక రాయితీలు, ప్రోత్సాహకాలు అందించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సోడి శ్రీదేవి, పూసం హిందులత, తెల్లం పుష్పవతి , పాయం ఐపార్వతి, సోయం రామలక్ష్మి, ఎట్టి సీతారామమ్మ,సంధ్య పాల్గొన్నారు.

# మనం ఓటేయ్యకపోతే మనమే ఓడిపోతాం! - రండి ఓటేద్దాం!



**నమస్తే భారత్** ఓటు హక్కు మన చేతిలో వజ్రాయుధం లాంటిది. నేతల రాతలు మార్చేది. ఐదేళ్ల భవిష్యత్ నిర్దేశించేది. మన గీతను మార్చి భవితను నిర్దేశించే శక్తి ఓటుకే ఉంది. ప్రజాస్వామ్య వ్యవస్థ పదిలంగా ఉండాలన్నా, ప్రజల గొంతుక వినబడాలన్నా, ప్రతి ఒక్కరూ ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలి. కోటి పనులున్నా ఓటు తర్వాతే. రాచకార్యాలైనా ఓటేసి వచ్చాకే. ఎన్నికల రోజు అధికారిక సెలవు'కాదు. అధికారం ఎవరికివ్వాలో సెలవు ఏ పార్టీకి ప్రకటించాలో నిర్ణయించుకునే రోజు. కొద్దిసేపు వరుసలో నిలబడటానికి బద్ధకిస్తే మొత్తంగా ప్రజాస్వామ్యమే వరుస తప్పుతుంది. ఎందుకు ఓటెయ్యాలని నోరు పారేసుకుంటే ఐదేళ్లూ నోరు మూసుకుని బతకాల్సి వస్తుంది. మనం ఓటేయకపోయినా ఎవరో ఒకరు గెలుస్తారు. కానీ, మనం ఓడిపోతాం. అందుకే పట్టణ ఓటర్లు కాలు కదపాలి. బాధ్యతగా ఓటేసి భవితను నిర్ణయించుకోవాలి.అసలైన పౌరుడిగా నిలుస్తాం : ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు పౌరుల చేతులో తిరుగులేని ఆయుధం. అవినీతి పాలకులపై వేటు వేసి సమర్థమైన నేతలకు పగ్గాలు అప్పగించే సాధనం. అభ్యర్థుల గుణగణాలు, విద్యార్హతలు, గత చరిత్రను చూడకుండా ఓటు వేయడం ఎంత తప్పో అసలు ఆ హక్కునే వినియోగించుకోకపోవడం అంతే తప్పు. ఒక విధంగా చెప్పాలంటే ప్రజాస్వామ్య వ్యవస్థ దిశ-దశను నిర్దేశించే ఓటు హక్కుని నిర్లక్ష్యం చేస్తే దేశంలో మనం కోరుకున్న మార్పు ఎప్పటికీ సాధ్యం కాదు. ఓటు హక్కును వినియోగించుకుంటేనే మన పాలకులను నిర్దేశించే స్థితిలో ఉంటాం. ఓటు వేయాల్సిన ధర్మం పాటించనప్పుడు ప్రభుత్వ పథకాల ఫలాలు గుమ్మం దాటి ఇంట్లోకి అడుగు పెట్టాలనుకోవటం స్వార్థమే అవుతుంది. బాధ్యత నిర్వర్తించనప్పుడు బాధలు తీర్చమని నిలదీసే అవకాశం ఎక్కడుంటుంది? అందుకే ఓటు హక్కును వినియోగించుకుంటేనే అసలైన పౌరుడిగా నిలుస్తాం. ఎన్ని పనులున్నా సరే వాటన్నింటినీ పక్కన పెట్టి పోలింగ్ రోజున ఓటేస్తేనే మన కర్తవ్యాన్ని నెరవేర్చిన వారమవుతాం.దేశం తలరాతను మార్చే సత్తా : నాయకుడితోపాటు దేశ తలరాతను సైతం మార్చే సత్తా ఓటుకు ఉంది. రాజకీయ అధికారంలో ప్రజలను భాగస్వాములను చేయడం ద్వారా తమను తాము పాలించుకోవడానికి ఉద్దేశించిన ప్రభుత్వ విధానమే ప్రజాస్వామ్యం. ఈ ప్రజాస్వామానికి ప్రాతిపదిక ఎన్నికల్లో ప్రజలు వేసే ఓటు. బరిలో నిలిచిన అభ్యర్థుల్లో తమకు ప్రాతినిధ్యం వహించే సమర్థుడైన నాయకుడిని గెలిపించుకునే అవకాశాన్ని ఓటు పౌరులకు కల్పిస్తుంది. ప్రజలు అంతిమంగా విచక్షణతో వినియోగించుకునే ఓటు ద్వారానే మన ప్రగతి ఆధారపడి ఉంటుంది. మంచి నాయకత్వం లేకుండా, మంచి సమాజం సాకారం కాదు. మంచి నాయకులు సమాజానికి సేవ చేస్తే, దుష్ట నాయకులు దోచుకుంటారు. సమాజమే తమకు సేవ చేసే విధంగా మలచుకుంటారు. అలాంటి ఉదాహరణలు నేటి సమాజంలో మనం చూస్తున్నాం. అదే ఒక సమర్థ నాయకుడిని ఎన్నుకుంటే ఈ తలనొప్పి ఉండదు కదా. అందుకే మంచి నాయకులను ఎన్నుకోడానికి, మన సమస్యలను పరిష్కరించుకోడానికి ప్రజలకు దక్కిన వెలకట్టలేని ఆయుధం ఓటు. నేతలతోపాటు, తమ చుట్టూ ఉన్న సమాజం, తద్వారా దేశం తలరాతను మార్చే సత్తా ఓటుకు ఉంది. అందుకే ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్ఠంగా ఉండాలంటే ప్రతి పౌరుడు ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలి.

# భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ లో సీఎం కప్ సెకండ్ ఎడిషన్ లో భాగంగా పవర్ లిఫ్టింగ్ జిల్లా స్థాయి క్రీడా ఎంపిక పోటీలు

**- జిల్లా జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి**





**నమస్తే భారత్ భద్రాచలం ఆర్ సి రిపోర్టర్ కోట దిలీప్.:** సీఎం కప్ సెకండ్ ఎడిషన్ లో భాగంగా ఈరోజు భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ సెంటర్ నందు జిల్లాస్థాయి పవర్ లిఫ్టింగ్ ఎంపిక పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, స్థానిక సర్పంచ్ పూనెం కృష్ణ , విచ్చేసి రిబ్బన్ కటింగ్ చేసి అనంతరం వారు మాట్లాడుతూ, గౌరవ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారు గ్రామీణ స్థాయి క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసి ప్రపంచ స్థాయి క్రీడా పోటీలలో పాల్గొనే లక్ష్యం దిశగా ఆయన ఈ సీఎం కప్ పోటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జీవి రామిరెడ్డి ఏజెన్సీ ఏరియాలో పవర్ లిఫ్టింగ్ రంగంలో అనేక సంవత్సరాలుగా ఎంతోమంది క్రీడాకారులను జిల్లా, రాష్ట్ర జాతీయ స్థాయిలలో కాకుండా మూడం వంశి అనే గిరిజన క్రీడాకారుడిని ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో కూడా గెలుపొందడానికి అవసరమైన శిక్షణ మరియు, ఆర్థిక లావాదేవీలను కూడా సమకూర్చి ఇంటర్నేషనల్ పోటీలలో బంగారు పతకాలు సాధించేలా చేసి తెలంగాణ రాష్ట్ర కీర్తి ప్రతిష్టలను పెంచే విధంగా కృషి చేసినటువంటి వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే భద్రాచలం సిటీ స్టేల్ జిమ్ కోచ్ , మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి అని సందర్భంగా తెలియజేస్తున్నాను. అంతేకాకుండా భద్రాచలం సిటీ జిమ్ 73 సంవత్సరాల పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు డివి శంకర్రావు , గుండెకు బైపాస్ సర్జరీ అయినప్పటికీ లెక్కచేయకుండా శరీరానికి వయసు అడ్డు కాదని నిరూపించిన అటువంటి వ్యక్తి డివి శంకర్రావు అని తెలిపారు . అంతేకాకుండా బెస్ట్ ఆఫ్ ఇండియా రికార్డ్ సంస్థ, ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్ సంస్థ, గ్రేట్ ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్ సంస్థ, ఇప్పటివరకు ఈ మూడు సంస్థలు ఇండియాలో బైపాస్ అయిన 73 సంవత్సరాల వయసులో నాలుగు బంగారు పతకాలు సాధించిన వ్యక్తిగా డివి శంకర్రావు గారు అద్భుత ప్రతిభను కనబడుటమే కాకుండా తెలంగాణ రాష్ట్రానికి ఎంతో కీర్తిని తెచ్చి పెట్టారు అని చెప్పి తెలిపారు. అతనికి కఠోర శిక్షణ ఇచ్చినటువంటి కోచ్ జివి రామిరెడ్డి ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు, స్థానిక సర్పంచ్, పూనెం కృష్ణ, మహంతి వెంకటకృష్ణాజి, అబ్దుల్ ఫరూఖ్, డివి శంకర్రావు, కావేటి రమేష్, కోమండ్ల వేణు, మామిడి భూమిక, నిశాంత్, పవన్ జిల్లా క్రీడాకారులు, పాల్గొనడం జరిగింది.

మల్కాజిగిరి
Volume : 1
Issue No : 1
బుధవారం,
ఫిబ్రవరి 11, 2026
నమస్తే భారత్ తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY


# డీలర్ ఇచ్చాడని తీసుకోకండి - గ్యాస్ సిలిండర్ విషయంలో ఈ జాగ్రత్తలు చాలా కీలకం



సాధారణంగా గృహిణులు ఎక్కువగా గడిపేది వంటింటిలోనే. ఇక్కడే గ్యాస్‌స్టవ్‌తో పాటు ఫ్రిజ్, ఒవెన్, మిక్సీ వంటి అనేక ఎలక్ట్రానిక్ పరికరాలు సైతం అందుబాటులో ఉంటాయి. అయితే ఇలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు వంటగదిలో ఉండటంతో గ్యాస్ లీకేజి సమస్యలు వచ్చే సందర్భాల్లో అప్రమత్తంగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేదంటే మన ప్రాణాలకే ముప్పు పొంచి ఉంటుంది. అయితే ఇటీవల సామాజిక మాధ్యమాల్లో గ్యాస్? ప్రమాదాలకు సంబంధించిన వీడియోలు వైరల్?గా మారడంతో గ్యాస్? సిలిండర్ వాడే క్రమంలో తీసుకోవాల్సిన చర్యలు, జాగ్రత్తల గురించి ప్రజల్లో చర్చ మొదలైంది. ఈ నేపథ్యంలో గ్యాస్? వాడకంలో మనం ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలి అనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం.సమస్య ఉందని అనిపిస్తే : వంట చేస్తున్న సమయంలో తప్ప ఇతర సమయాల్లో రెగ్యులేటర్?ను ఆఫ్?చేసి ఉంచడమే అత్యంత సురక్షితమని నిపుణులు అంటున్నారు. కొత్త సిలిండర్?కు సీల్? బిగించి ఉంటుంది. దీన్ని స్టవ్?కు ఫిట్? చేసే క్రమంలో ఆ క్యాప్?ను ఓపెన్? చేసి బిగించాల్సి ఉంటుంది. అయితే ఆ క్యాప్? తీసిన తర్వాత ఎక్కువ సమయం బిగించకుండా ఉండరాదని నిపుణులు చెబుతున్నారు. దీనితో పాటు క్యాప్? తీసిన తర్వాత గ్యాస్ లీకవుతుందా లేదా అనే విషయాలను పరిశీలించాలి. ఏదైనా సమస్య ఉన్నట్లు అనిపిస్తే వెంటనే సంబంధిత డీలర్?ను సంప్రదించాలని నిపుణులు సూచిస్తున్నారు.అధికారిక డీలర్ నుంచి మాత్రమే : సిలిండర్‌ను కొనాలంటే కేవలం ప్రభుత్వ గుర్తింపు పొందిన అధికారిక డీలర్ నుంచి మాత్రమే కొనుగోలు చేయాలని నిపుణులు అంటున్నారు. అయితే అత్యవసర సందర్భాల్లో పొరిగింటి వారి నుంచి లేదా ప్రైవేటు దుకాణాల నుంచి గ్యాస్ సిలిండర్ తీసుకుంటే దానిపై సంబంధిత అధికారుల ముద్ర ఉందో లేదో చూసుకోవడం అవసరమని చెబుతున్నారు.? వివిధ కారణాల వల్ల ఇప్పటి పరిస్థితుల్లో చాలా మంది మాడ్యులర్ కిచెన్?ను డిజైన్? చేయించుకుంటున్నారు. దీనిలోనే సిలిండర్ పెట్టడానికి ఓ ప్రత్యేక సెల్ఫ్?ను ఏర్పాటు చేయించుకుంటున్నారు. ఇలా గాలి వెళ్లలేని ప్రాంతంలో సిలిండర్లను పెట్టుకోవడం మంచిది కాదని నిపుణులు అంటున్నారు. వీటికి బదులుగా స్పేర్ సిలిండర్లను వాడాలి. వీలైతే కిచెన్?ను బాల్కనీలో ఉంచడం మంచిదని అది కూడా వేడి, ఎండ తగలని ప్రాంతంలో గాలి బాగా తగిలే చోట ఏర్పాటు చేసుకోవడం ఉత్తమమని చెబుతున్నారు.గడువు తేదీని ఇలా గుర్తించండి : గ్యాస్‌సిలిండర్?ను కొనుగోలు చేసే సందర్భంలో దానిపై ఉండే గడువు తేదీని చూసుకోవటం ఎంతో అవసరం. దీనిలో సిలిండర్?పై ఉండే మూడు కాలర్?లను పరిశీలించాలి. అందులోనూ ఒక కాలర్?పై ఞా, దీ, జ, ఙ అనే నాలుగింటిలో ఏదో ఒక అక్షరాన్ని ముద్రిస్తారు. వీటిలో ఞా అనే అక్షరం ఉంటే ఆ సిలిండర్ కాలపరిమితి జనవరి నుంచి మార్చి. అదే దీ అని రాస్తే ఏప్రిల్ నుంచి జూన్?. జ అని ఉంటే జులై నుంచి సెప్టెంబరు. ఙ అంటే అక్టోబరు నుంచి డిసెంబరు. ఈ అక్షరాలతో పాటు సంవత్సరాన్ని కూడా ముద్రిస్తారు. ఉదాహరణకు జ26 అని దానిపై రాసి ఉంటే 2026 లోని జులై నుంచి సెప్టెంబరు? మధ్యలో దాని గడువు ముగుస్తుందని అర్థం.తుప్పుపట్టి ఉంటే : సిలిండర్ తీసుకునే ముందు ఈ విషయాలను దృష్టిలో ఉంచుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ఇంకా ఏమైనా సందేహాలు వస్తే సంబంధిత డీలర్లను సంప్రదించాలని సూచిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో మనం తీసుకున్న సిలిండర్? పాతపడిపోయి, తుప్పుపట్టి ఉండవచ్చు. ఇలాంటి వాటిని తిరిగి ఇచ్చి కొత్తవాటిని తీసుకోవడం మంచిదని నిపుణులు అంటున్నారు. కేవలం సిలిండరుకు మాత్రమే కాకుండా గ్యాస్?పైపునకూ ఎక్స్?పైరీ డేట్? ఉంటుంది. దీనిని ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారైనా దీనిని మార్చుకోవాలని చెబుతున్నారు.అలా చేస్తే లీకయ్యే ప్రమాదం : గ్యాస్? సిలిండర్?ను ఎప్పుడూ నిలబెట్టే ఉంచాలి. దీనిని నేలపై పడుకోబెట్టి తీసుకురావడం వల్ల గ్యాస్? లీకయ్యే ప్రమాదం ఉండొచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. సిలిండర్ రెగ్యులేటర్??, స్టవ్? రెండింటి వద్ద పైప్ బిగుతుగా ఉందో లేదో అనే విషయాన్ని ఎప్పటికప్పుడు సరిచూసుకోవాలి. స్టవ్? బర్నర్స్ రంధ్రాలు మూసుకుపోయి గ్యాస్? లీకయ్యే సమయాల్లోనూ ప్రమాదాలు జరగవచ్చు. దీనిని కూడా దృష్టిలో ఉంచుకోవడం మంచిది. వంటగదిలో వేడి నిల్వ ఉండకుండా బయటకు వెళ్లేందుకు చిమ్నీలు, ఎగ్జాస్ట్? ఫ్యాన్లు ఆన్? చేసి ఉంచాలని నిపుణులు అంటున్నారు. ఇవి అందుబాటులో లేకపోతే కనీసం తలుపులు, కిటికీలైనా తెరిచి ఉండాలని సూచిస్తున్నారు.ఫిర్యాదుల కోసం : ఎల్‌పీజీ గ్యాస్ అత్యవసర పరిస్థితులకు హెల్ప్‌లైన్1906కు కాల చేయవచ్చు. హెచ్?పీ, ఇండియన్, భారత్ గ్యాస్‌కు సంబంధించిన బుకింగులు, సాధారణ ఫిర్యాదులు, సందేహాల కోసం టోల్?ఫ్రీ నంబరు 1800 2333 555ను కేంద్ర ప్రభుత్వం బీపీఎల్ (బిలో పావర్టీ లైన్) కుటుంబాలకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్ అందిస్తోంది. ప్రధానమంత్రి ఉజ్వల యోజన (పీఎంయూవై) పథకం కింద గ్యాస్ స్టౌతో పాటు సిలిండర్ కూడా అందజేస్తారు. లబ్ధిదారులకు ఒక్కో గ్యాస్ సిలిండర్‌పై రూ.300 డిస్కౌంట్? కూడా ఇస్తారు. ఈ రాయితీ డబ్బులు నేరుగా లబ్ధిదారుల ఖాతాలో జమవుతాయి. దరఖాస్తు చేసే వారికి 18 ఏళ్లు నిండి, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్, ఫోన్? నెంబరు తప్పనిసరిగా ఉండాలి. ఈ పథకానికి మహిళలు మాత్రమే అర్హులుగా పరిగణించబడతారు. ఇదివరకే గ్యాస్ కనెక్షన్ ఉన్న, ఆదాయ పన్ను పరిధిలో ఉన్నవారికి ఈ పథకం వర్తించదు.గ్రామీణ, పేద కుటుంబాల ప్రజలకు ఎల్?పీజీ ఇంధనాన్ని అందుబాటులో ఉంచడమే ఉజ్వల పథకం ప్రధాన లక్ష్యం. సాంప్రదాయ వంట ఇంధనాల వాడకం వల్ల గ్రామీణ మహిళల ఆరోగ్యంపై హానికరమైన ప్రభావాలను తగ్గించడం కోసం కేంద్రం ఈ పథకాన్ని తీసుకువచ్చింది. ఫ్రీగా గ్యాస్ సిలిండర్లను ఎలా పొందవచ్చు? ఆన్‌లైన్?లో ఎలా దరఖాస్తు చేసుకోవాలి? ఏయే పత్రాలు కావాలి? వంటి పూర్తి వివరాలు ఈ కథనంలో చూద్దాం.దేశంలోని పేద మహిళల కోసం ప్రారంభించిన పథకమే పీఎం ఉజ్వల యోజన. ఈ స్కీమ్? కింద ఎల్?పీజీ లబ్ధిదారులకు ఏటా 2 గ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నారు. లక్షలాది కుటుంబాలకు వంట గ్యాస్ అందించాలనే ఉద్దేశంతో 2016 మే1న ఉత్తర్‌ప్రదేశ్‌లో ఈ పథకం ఘనంగా ప్రారంభమైంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వెనకబడిన వర్గాలకు, దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న అర్హులకు ఈ పథకం వర్తిస్తుంది.ఉండాల్సిన అర్హతలు :మహిళలు మాత్రమే దరఖాస్తు చేయాలి.దరఖాస్తుదారుల వయస్సు కచ్చితంగా 18 ఏళ్లు నిండి ఉండాలి.కుటుంబ వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.లక్ష, పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షలకు మించి ఉండకూడదు.దరఖాస్తు చేసే కంటే ముందు వారికి ఎటువంటి గ్యాస్? కనెక్షన్? కావాల్సిన డాక్యుమెంట్లు :రేషన్ కార్డుకుటుంబ సభ్యులందరీ ఆధార్? కార్డులుపాస్‌పోర్ట్ సైజు ఫొటోబ్యాంక్ అకౌంట్మొబైల్ నంబర్దరఖాస్తు ఇలా చేయాలి తర్వాత మీకు నచ్చిన గ్యాస్ కంపెనీని ఎంచుకోవాల్సి ఉంటుంది. మీరు బుక్? చేసుకునే వెంటనే వచ్చే విధంగా ఉండేవి చూసుకోవామొబైల్ నంబర్, ఓటీపీ సహాయంతో అప్లికేషన్?ను ప్రక్రియను పూర్తి చేయాలి.అప్లికేషన్? ఫిల్? చేసే సమయంలో పేరు, అడ్రస్?, ఫోన్? నంబర్, బ్యాంక్ అకౌంట్ వివరాలు, ఆధార్ నంబర్‌ను జాగ్రత్తగా తప్పులు లేకుండా ఎంటర్? చేయాలి.దరఖాస్తును సబ్మిట్ చేసి వెంటనే ప్రింట్‌అవుట్?ను డౌన్‌లోడ్ చేసుకోండి.సంబంధిత డాక్యుమెంట్లు అన్నీ సరిగ్గా ఉంటే వెరిఫికేషన్ అనంతరం కొత్త కనెక్షన్ మంజూరు అవుతుంది.ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయడం తెలియకపోతే ఎల్‌పీజీ డిస్ట్రిబ్యూటర్ అవుట్‌లెట్‌లో కూడా అప్లై చేసుకోవచ్చు. సదరు డిస్ట్రిబ్యూటర్ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీకి దరఖాస్తు పంపిస్తే అక్కడ ఆమోదం లభిస్తే ఆ వెంటనే ఫ్రీగా గ్యాస్ కనెక్షన్ వస్తుంది.ఈ ఉజ్వల పథకం కింద మొదటిసారి గ్యాస్ స్టౌవ్, సిలిండర్ ఫ్రీగా వస్తుంది. తర్వాత నుంచి వచ్చే గ్యాస్ సిలిండర్‌పై ఉండే మొత్తంలో సబ్సిడీ వస్తుంది. ఏటా 12 గ్యాస్ సిలిండర్లపై ఈ సబ్సిడీ వర్తిస్తుంది.

# ఎమ్మార్పీఎస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులుగా బోడ ఎల్లయ్య ఎన్నిక

**గూడూరు ఫిబ్రవరి 10 ( నమస్తే భారత్ ) :** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులుగా బోడ ఎల్లయ్య మాదిగను నియమించినట్లు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ ప్రకటించారు. ఈమేరకు ఎమ్మార్పీఎస్ రాష్ట్రఅధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ,స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ దళితరత్న కేదాసి మెహన్ మాదిగ నియామక పత్రంను బోడ ఎల్లయ్యకు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాగూడూరు మండల కేంద్రానికి చెందిన బోడ ఎల్లయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో భాగస్వామ్యం అవుతూ దళితులలో చైతన్యం తీసుకువచ్చారన్నారు. ఎన్నో సామాజీక సేవా కార్యక్రమాలు చేపట్టడం ,పేదలకు తన వంతు సహాయం అందించే మంచి స్వభావం కలిగిన ఉత్తమమైన వ్యక్తి ఎల్లయ్య అని ప్రశంసించారు.తెలియజేశారు. నూతనంగాఎమ్మార్పీఎస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన బోడ ఎల్లయ్య మాదిగ మాట్లాడుతూ ఈపదవి నాకు మరింత బాధ్యతను పెంచిందన్నారు. ఎమ్మార్పీఎస్ మరింత బలోపేతం చేయడానికి శాయశక్తుల పని చేస్తానన్నారు. నాకు ఈ పదవి రావడానికి సహకరించిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఉద్యమ నేత కొండ్ర ఎల్లయ్య మాదిగ వరంగల్ జిల్లా



అధ్యక్షులు నమిండ్ల క్లైమేట్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు గంగారపు సుమన్ ములుగు జిల్లా అధ్యక్షులు బోడ రాములు, జనగామ జిల్లా అధ్యక్షులు మేడ స్వామి, నాయకులు పోలిమేరీ



బాలస్వామి,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బోడ సూరయ్య చప్పట్ల రాము బోడ రవి వర్మ, ఎమ్మార్పీఎస్ సోదర నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# యువత క్రీడల్లోనూ,చదువులోనూ రాణించాలి:బేతంపూడి సర్పంచ్ ఊకె సునీత





**నమస్తే భారత్:టేకులపల్లి,ఫిబ్రవరి 10**
మండల పరిధిలోని వెంకట్య తండాలో క్రికెట్ కోలాహలం నెలకొంది.వెంకట్య తండా యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వెంకట్య తండా ప్రీమియర్ లీగ్ వి టి పి ఎల్ సీజన్-2 మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను బేతంపూడి సర్పంచ్ ఊకె సునీత గారు ఘనంగా ప్రారంభించారు.టాస్ వేసి క్రీడల ప్రారంభం ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ సునీత గారు క్రీడాకారులను పరిచయం చేసుకుని,టాస్ వేసి టోర్నమెంట్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..క్రీడలు మానసిక ఉల్లాసానికి,శారీరక దృఢత్వానికి ఎంతో దోహదపడతాయని అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి పోటీలు నిర్వహించడం వల్ల యువతలో ఐక్యత మరియు నైపుణ్యం పెరుగుతుందని ఆమె పేర్కొన్నారు.యువత కేవలం ఆటలకే పరిమితం కాకుండా,చదువులో కూడా రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.అతి తక్కువ సమయంలో టోర్నమెంట్‌ను పకడ్బందీగా ఏర్పాటు చేసిన వెంకట్య తండా యూత్ నిర్వాహకులను ఆమె ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో వెంకట్య తండా యూత్ మేనేజ్మెంట్ సభ్యులు చందు,పవన్,తరుణ్,భాస్కర్ తో పాటు గ్రామ పెద్దలు అంగోత్ లకపతి,దారావత్ హుస్సేన్,బానోత్ బద్రు,ఊకె వీరబద్రం పాల్గొన్నారు.వీరితో పాటు రిమ్స్ హాస్పిటల్ ఎండి ఇస్లావత్ వినోద్ రైనా మరియు క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# ఈనెల 20న ఖానాపురంలో అంగడి ఏర్పాటు సర్వం సిద్ధం

**ఖానాపురం ఫిబ్రవరి 10 (నమస్తే భారత్ ) :** ఖానాపురం మేజర్ గ్రామ పంచాయతీ పాలకవర్గం తీర్మాణం మేరకు ఖానాపురం గ్రామంలో ఈనెల 20 శుక్రవారం అంగడి ఏర్పాటు కోసం సర్పంచ్ దాసరి రమేష్ అద్వర్యంలో పాలకవర్గం గ్రామ ప్రముఖులు గ్రామపంచాయతీకి చెందిన స్థలాన్ని సిద్ధం చేస్తున్నారు.ఖానాపురం మేజర్ గ్రామపంచాయతీకి సంబంధించిన రామాలయం వీధిలోని ఖాళీ స్థలాన్ని చదును చేసి పేరుకుపోయిన చెత్త,చెదారాన్ని తొలగిస్తున్నారు. గ్రామపంచాయతీకి ఆర్థికంగా వనరులు పెంచే విదంగా అంగడి నిర్వహణకు గ్రామస్తులందరూ సహకారం అందించాలని కోరారు. ప్రతి శుక్రవారం జరిగే అంగడిని గ్రామ ప్రజలు చుట్టూ ప్రక్క గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ దాసరి రమేష్ కోరారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఉప్పు రాజు,వార్డు సభ్యులు వేములపల్లి వెంకట ప్రసాద్ రావు మాజీ సర్పంచులు తక్కలపల్లి రమేష్, పరుచూరి సుబ్బారావు, గ్రామస్తులు మచ్చిక అశోక్ పరుచూరి నరేంద్ర, నెల్లూరీ సాంబశివరావు, మొహినుద్దీన్, మలికంటి సత్యం పాల్గొన్నారు.



# పలు కుటుంబాలకు మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి పరామర్శ

**నాగారం, ఫిబ్రవరి 10 :** నాగారం మండలంలో ఇటీవల మరణించిన పలువురి కుటుంబాలను మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి మంగళవారం పరామర్శించారు. నాగారం మండల పరిధిలోని డి.కొత్తపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు రావుల లింగమల్లు ఇటీవల మరణించడంతో ఆయన నివాసానికి వెళ్లి లింగమల్లు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం నాగారం మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ అటెండర్ ఎలుక హనుమంతు మంగళవారం మరణించడంతో ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఆయన వెంట తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్ కుమార్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, బీఆర్ఎస్వీ జిల్లా కో ఆర్డినేటర్ కల్లెట్లపల్లి శోభన్



బాబు, గుండగాని అంబయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు ఎల్క సైదులు, సంపేట అశోక్, మాజీ సర్పంచ్ యారాల నర్సింహా రెడ్డి, మండల నాయకులు చిప్పలపల్లి సోమయ్య, ఉప సర్పంచ్ వంగూరి అంజి, తీగుళ్ల యాదగిరి, ఆకారపు మధు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఉద్యోగులకు బకాయిలు చెల్లించాల్సిందే



**హైదరాబాద్, ఫిబ్రవరి 10:** రిటైర్డ్ ఉద్యోగులకు తక్షణమే బకాయిలు చెల్లించాలని కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన లేఖ రాశారు. 'సీఎం గారూ... మీకు మానవత్వం ఉందా?' అని ప్రశ్నించారు. విశ్రాంత ఉద్యోగులకు బెనిఫిట్స్ చెల్లించకుండా మానసిక వేదనకు గురి చేయడం న్యాయమా అని ప్రశ్నించారాయన. రిటైర్డ్ అయ్యి రెండేళ్లయినా.. వారి బకాయిలను ఇంకా చెల్లించకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా 61 మంది విశ్రాంత ఉద్యోగులు తనువు చాలించారని.. వారి చావులకు ఎవరు బాధ్యులని లేఖలో ప్రస్తావించారు.ప్రభుత్వ, విశ్రాంత ఉద్యోగులను రాష్ట్ర సర్కార్ ప్రాధాన్యం లేని కేటగిరీలుగా భావిస్తోందా అని బండి సంజయ్ నిలదీశారు. ప్రభుత్వ తీరు తెలంగాణకు మాయని మచ్చ అని విమర్శించారు. జీవితం మలి సంధ్యలో ప్రశాంతమైన జీవితాన్ని గడపాల్సిన రిటైర్డ్ ఉద్యోగులను రాష్ట్ర ప్రభుత్వమే మానసిక వేదనకు గురిచేస్తుండటం క్షమించరానిదన్నారు. ముక్కూమొహం తెలియని వృద్ధులు కష్టాల్లో ఉంటేనే చేతనైనంత సాయం చేయాలని భావించే గొప్ప మానవతా హృదయం ఉన్న తెలంగాణ సమాజం మనదని ఆయన చెప్పుకొచ్చారు.ఉద్యోగ విరమణ చేసిన వెంటనే వారికి బెనిఫిట్స్ అన్నింటినీ చెల్లించి సగౌరవంగా సన్మానించి పంపాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదా అని కేంద్ర మంత్రి ఫైర్ అయ్యారు. దీనిని తక్షణమే అత్యంత ప్రాధాన్య అంశంగా తీసుకుని వారి బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ప్రభుత్వం దిగొచ్చే వరకు హైదరాబాద్ నడిబొడ్డున దీక్ష చేసేందుకు వెనకాడబోమని బండి సంజయ్ స్పష్టం చేశారు.

# ఓటుకు రూ.30 వేలు, గెలిస్తే అర తులం బంగారం మున్సిపల్ ఎన్నికల్లో ప్రలోభాల పర్వం




**హైదరాబాద్ :** ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలు .. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా చాలా ఖరీదుగా మారాయి అనేది అర్థం అవుతోంది. పార్టీలు, అభ్యర్థులు అని తేడా లేకుండా.. డబ్బు, మద్యం, మాంసం, బహుమతులు, బంగారం, వెండిని ఓటర్లకు పంచుతూ.. వారిని ప్రసన్నం చేసుకుంటున్నారు. ఖరీదైన మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలో పోటీ చేస్తున్న అభ్యర్థులు.. ఎలాగైనా కౌన్సిలర్లుగా, కార్పొరేటర్లుగా గెలిచి.. ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్‌పర్సన్, మేయర్, డిప్యూటీ మేయర్ పదవులను దక్కించుకునేందుకు పావులు కదుపుతున్నారు.మరీ ముఖ్యంగా హైదరాబాద్ నగర శివార్లలో ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) పరిధిలో ఉన్న మున్సిపాలిటీల్లో ఓట్లను రాబట్టుకునేందుకు అభ్యర్థులు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఓటుకు రూ.10 వేల నుంచి రూ.30 వేల వరకు ఖర్చు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇక ఓఆర్ఆర్, రీజినల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ బిజినెస్ జోరుగా జరిగే పరిధిలో కౌన్సిలర్ పదవి కోసం అభ్యర్థులు కోట్ల రూపాయలు కుమ్మరిస్తున్నారు. అది చూసి ఓటర్లే కాకుండా యావత్ రాష్ట్ర ప్రజలు కూడా ఆశ్చర్యంలో మునిగిపోతున్నారు. మున్సిపల్ ఎన్నికల్లో వింత పోకడలు.. పెళ్లిళ్లకు, పిల్లలు పుడితే ఆర్థిక సాయం.. బాండ్ పేపర్‌పై హామీలుఈసారి ఎన్నికల్లో ప్రలోభాలు డబ్బు, మద్యంతోపాటు.. రకరకాల హామీలు గుప్పిస్తున్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో పోటీ చేస్తున్న ఓ అభ్యర్థి ఇచ్చిన హామీ ఇప్పుడు తెలంగాణ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఈ ఎన్నికల్లో తాను విజయం సాధిస్తే.. ఓటర్లకు అర తులం బంగారం ఉచితంగా ఇస్తానని బహిరంగంగానే ప్రకటించినట్లు సమాచారం. ఇక మరికొన్ని చోట్ల ఒక్కో ఓటుకు రూ.3 వేల నుంచి రూ.5 వేల వరకు డబ్బులు పంపిణీ చేస్తున్నారు.ముగిసిన మున్సిపల్ ఎన్నికల ప్రచారం.. 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు ఎల్లుండే పోలింగ్‌వీటితో పాటు చికెన్, మటన్ విందులు, మద్యం పంపిణీతో ఓటర్లను తమకు ఓట్లు వేసేలా పురమాయించేందుకు అనేక ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇవే కాకుండా ఇంట్లో అవసరమయ్యే వస్తువులను కూడా గిఫ్ట్‌ల రూపంలో అందిస్తున్నారు. టీవీలు, వాషింగ్ మెషీన్లు, ఫ్రిజ్‌లు, రైస్ కుక్కర్లు, ప్రెజర్ కుక్కర్లు, మిక్సీలు, గ్రైండర్లను ఓటర్లకు ఇచ్చి వారిని తమకే ఓటు వేసేలా గాలం వేస్తున్నారు.అయితే ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలు లేకుండా ఓటర్లు స్వేచ్ఛగా ఓట్లు వేసేలా.. ఈ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని చెబుతున్నప్పటికీ.. క్షేత్రస్థాయిలో మాత్రం అవేమీ లేకుండా దర్జాగా ప్రలోభాల పర్వం కొనసాగుతోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇలా ఎన్నికల్లో డబ్బులు వెదజల్లి గెలిచిన అభ్యర్థులు.. పదవిలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి పనులు చేయకుండా ప్రభుత్వ సొమ్మును కొల్లగొడతారనే భయాలను విశ్లేషకులు వ్యక్తం చేస్తున్నారు.

# మక్తల్‌లో బీజేపీ అభ్యర్థి ఆత్మహత్య - ఎన్నిక రద్దు చేసిన అధికారులు




**నారాయణపేట జిల్లా :** మక్తల్ పట్టణ కేంద్రంలో మున్సిపాలిటీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో 6వ వార్డు చందపూరులో బీజేపీ నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థి మహదేవప్ప ఆత్మహత్యకు పాల్పడ్డారు. 6వ వార్డు నుంచి గెలుపొందేందుకు మహదేవప్పకు ఎక్కువ అవకాశాలుండటంతో ఇతర పార్టీ నాయకులు బెదిరింపులకు గురి చేయడంతో భయభ్రాంతులకు లోనై ఉరి వేసుకొని మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. నారాయణపేట జిల్లా మక్తల్ మున్సిపాలిటీలో బీజేపీ అభ్యర్థి మృతి కారణంగా ఆరో వార్డు ఎన్నిక రద్దు చేసినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు.బెదిరింపులు, ఆరోపణలే : బీజేపీ అభ్యర్థి మహదేవప్ప ఆత్మహత్య ఘటనపై బీజేపీ చీఫ్ రాంచందర్‌రావు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. తమ అభ్యర్థి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల బెదిరింపులు, వేధింపులే ఈ ఘటనకు కారణమని ఆరోపించారు.కాంగ్రెస్ నాయకులు అరాచకాలు చేస్తున్నారు : మహదేవప్పది ఆత్మహత్య కాదు, కాంగ్రెస్ చేసిన హత్య అని కేంద్రమంత్రి బండి సంజయ్ ఆరోపించారు. ఓటమి భయంతోనే కాంగ్రెస్ నాయకులు బెదిరింపులు, అరాచకాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. తమ సహనాన్ని పిరికితనంగా భావిస్తారా? అని హెచ్చరించారు. మున్సిపల్ ఎన్నికల తరువాత కాంగ్రెస్‌పై యుద్ధం చేయబోతున్నట్లు ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని భూస్థాపితం చేసే రోజులొచ్చాయని ధ్వజమెత్తారు. కార్యకర్తలారా ధైర్యంగా ఉండండి, నాయకత్వం అండగా ఉందని తెలిపారు. మహదేవప్ప ఆత్మహత్యకు కారణమైన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.రాహుల్‌గాంధీ సమాధానం చెప్పాలి : బీజేపీ ఎంపీ డి.కె.అరుణ మహదేవప్ప కుటుంబసభ్యులను పరామర్శించారు. వారిని ఓదార్చి ధైర్యం చెప్పారు. మహదేవప్ప ఆత్మహత్య ఘటనను రాజ్యసభలో ప్రస్తావించినట్లు ఎంపీ లక్ష్మణ్ తెలిపారు. కాంగ్రెస్ ఒత్తిడితో ఎస్టీ అభ్యర్థి ఆత్మహత్య చేసుకోవడం దారుణమని అన్నారు. ఈ ఘటనను కేంద్రప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహదేవప్ప ఆత్మహత్యపై ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ సమాధానం చెప్పాలని అన్నారు. తోపులాటలో కిందపడిన డీసీపీ : మక్తల్?లో బీజేపీ అభ్యర్థి ఆత్మహత్యకు కాంగ్రెస్ కారణమంటూ బీజేపీ నాయకులు హైదరాబాద్‌లోని డీజీపీ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. దీంతో తీవ్ర ఉద్రిక్తత తలెత్తింది. కార్యాలయం లోపలికి వెళ్లేందుకు యత్నించిన నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు, బీజేపీ శ్రేణులకు మధ్య తోపులాట, వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ తోపులాటలో ఖైరతాబాద్ డీసీపీ శిల్పవల్లి కిందపడిపోయారు. పలువురు పోలీసులు, బీజేపీ కార్యకర్తలకు గాయాలు అయ్యాయి. వెంటనే అప్రమత్తమైన పోలీసులు బీజేపీ కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయం వద్ద పోలీసులు భారీగా మోహరించారు.ఫిర్యాదు వచ్చింది : మక్తల్ బీజేపీ అభ్యర్థి ఆత్మహత్య చేసుకున్నట్లు ఫిర్యాదు వచ్చిందని డీజీపీ శివధర్? రెడ్డి తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వెల్లడించారు. మహదేవప్ప ఎటువంటి ఆత్మహత్య లేఖ రాయలేదని తెలిసిందని చెప్పారు.

# హీరోయిజం చూపిస్తే కఠిన చర్యలు తప్పవు సీపీ సజ్జనార్ హెచ్చరిక




**హైదరాబాద్, ఫిబ్రవరి 10:** బైక్‌పై ప్రమాదకర విన్యాసాలు చేస్తున్న యువతకు హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. నగరంలో యువకులు బైక్‌పై చేస్తున్న ప్రమాదకర విన్యాసాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న నేపథ్యంలో సీపీ.. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించారు. వాహనాలను బాధ్యతాయుతంగా నడపాలని సూచించారు. బైక్ మీద చేసే ఈ చిత్రవిచిత్రమైన విన్యాసాలు చూడటానికి థ్రిల్లింగ్‌గా అనిపించవచ్చని.. కానీ అవి క్షణాల్లో ప్రాణాలకు ముప్పు తెచ్చిపెడతాయని ఆయన హెచ్చరించారు. బైక్ మీద చేసే విన్యాసం.. నూరేళ్ల ఆయుష్షుకు వినాశనం అంటూ ఆయన పేర్కొన్నారు.చిన్న ప్రమాదం జరిగినా జీవితాంతం మంచానపడాల్సి వస్తుందని సీపీ అన్నారు. అంతేకాకుండా, మీ వల్ల ఇతరులు కూడా ప్రమాదాలబారిన పడొచ్చని తెలిపారు. సోషల్ మీడియాలో లైకులు, వ్యూస్ కోసం.. రోడ్డు మీద హీరోయిజం చూపించాలనే ఆశతో భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సజ్జనార్ సూచించారు. బైక్‌పై స్టంట్లు చేస్తూ వెనుక కూర్చున్న వ్యక్తుల ప్రాణాలను కూడా రిస్క్‌లో పెడుతున్న ఈ చర్యలు చట్టరీత్యా నేరమన్నారు. ఇలాంటి వాటి వల్ల కేసుల పాలై సమస్యలను కొని తెచ్చుకోవద్దని హెచ్చరించారు. 'బాధ్యతగా డ్రైవ్ చేయండి' అంటూ సీపీ సజ్జనార్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# అనిరుధ్ రెడ్డికి మతిస్థిమితం లేదు ఎమ్మెల్యే ఎలా అయ్యారో అర్థం కావట్లేదు



**హైదరాబాద్, ఫిబ్రవరి 10:** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌పై జడ్చర్ల ఎమ్మెల్యే అనురుధ్ రెడ్డి మరోసారి తీవ్రస్థాయిలో ఫైరయిన విషయం తెలిసిందే. పవన్ పెద్ద ఈగోయిస్ట్ అని.. తిరుమల తిరుపతి దేవస్థానం డబ్బులను కొండగట్టు పుణ్యక్షేత్రానికి ఇచ్చి తన డబ్బులు ఇచ్చినట్లు డబ్బా కొట్టుకుంటున్నాడని విమర్శించారు. తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థులకు డిపాజిట్లు రావని తెలిసే ప్లాన్ ప్రకారం తన ప్రచార షెడ్యూల్ క్యాన్సిల్ చేసుకున్నారని సెటైర్లు పేల్చారు. ఈ కామెంట్లపై తాజాగా.. సినీ నటుడు, జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఆర్కే సాగర్ స్పందించారు. అనిరుధ్ రెడ్డి మతిస్థిమితం లేకుండా మాట్లాడుతున్నాడని కౌంటర్ ఇచ్చారు. దేశంలో ఎక్కడైనా రాజకీయాలు చేసే హక్కు ప్రతి పౌరుడికి ఉంటుందని.. ఆ మాత్రం తెలియకుండా అనిరుధ్ రెడ్డి ఎలా ఎమ్మెల్యే అయ్యాడో అర్థం కావట్లేదన్నారు.'అనిరుధ్ రెడ్డి పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నాడు. అసలు ఈయన ఎమ్మెల్యే ఎలా అయ్యారో కూడా అర్థం కావట్లేదు. తెలంగాణలోనే పుట్టి పెరిగి.. మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే జనసేన అభ్యర్థుల గురించి పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నారు. అసలు మీకు సిగ్గుందా..? ఎక్కడో ఇటలీలో పుట్టిన సోనియా నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ తరఫున మీరు పోటీ చేస్తున్నారు. రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్యం తెలియకుండానే ఎమ్మెల్యే అయిపోయారు. ఎవరు ఎక్కడినుంచైనా పోటీ చేయవచ్చుననే హక్కు తెలియకుండానే ఎమ్మెల్యే అయ్యారుపవన్ కల్యాణ్ గురించి మాట్లాడే అర్హత నీకుందా..? నీ జీవితంలో ఎప్పుడైనా నీ పాకెట్ మనీ తీసి నీ నియోజకవర్గ ప్రజలకు ఇచ్చావా..? పవన్ గారు పదవిలో ఉన్నా.. లేకపోయినా.. కుటుంబాన్ని పక్కన పెట్టి మరీ సొంత డబ్బులు ఖర్చు పెడుతున్నారు. అలాంటి వ్యక్తిని పట్టుకొని పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడుతావా..? దేశ ప్రధానిని పట్టుకొని పిచ్చి పిచ్చి మాటలా..? నిన్ను ఎన్నుకున్న ప్రజల సంక్షేమం కోసం మాట్లాడు. వారి కోసం శ్రమించు. అంతే కానీ ఇలా పిచ్చి పిచ్చిగా మాట్లాడకు. నీ వల్ల మిగతా ఎమ్మెల్యేలకు చెడ్డ పేరు వస్తుంది. ఇక నుంచి ఇలాంటి మాటలు మాట్లాడితే పక్క పార్టీలు వాళ్లు కాదు సొంత పార్టీ వాళ్లే ఇంటికి వచ్చి మరీ కొడతారు. గుర్తుపెట్టుకో మిస్టర్ అనిరుధ్ రెడ్డి' అంటూ ఆర్కే సాగర్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. కాగా, ఈ కామెంట్లకు అనిరుధ్ రెడ్డి ఎలా స్పందిస్తారనేది ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది.

# ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్



**హైదరాబాద్ :** మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు యథేచ్ఛగా ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తున్నారు. అధికారం అడ్డుపెట్టుకొని అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారు. తాజాగా జగిత్యాల జిల్లా ధర్మపురిలో ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా కాన్వాయ్‌తో మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ హల్‌చల్ చేశారు. దీంతో ఎన్నికల సంఘం మంత్రిపై కేసు నమోదు చేసింది. మరోవైపు ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి నిబంధనలకు విరుద్ధంగా గద్వాల పట్టణంలో మంగళవారం ఉదయం నుంచి వార్డుల్లో పర్యటించారు.అపార్ట్‌మెంట్లు, కాలనీల్లో మీటింగ్ లు నిర్వహిస్తున్నారు. ఓటమి భయంతో ఎమ్మెల్యే, అధికార పార్టీ నాయకులు నిబంధనలు అతిక్రమించి ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా చోద్యం చూడకుండా చర్యలు తీసుకోవాలని గద్వాల్ పట్టణంలోని ఓటర్లు డిమాండ్ చేస్తున్నారు.

# రూ.700 కోట్ల భూమిని కాపాడిన హైడ్రా




**హైదరాబాద్, ఫిబ్రవరి 10:** నగరంలో భూ ఆక్రమణలపై హైడ్రా దూకుడు కొనసాగుతోంది. గచ్చిబౌలి – కొండాపూర్ ప్రాంతాల్లో సుమారు రూ. 700 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని ఆక్రమణదారుల నుంచి రక్షించింది. కొండాపూర్‌లోని జంగంకుంట ఆక్రమణలపై హైడ్రా అధికారులు సీరియస్ అయ్యారు. శేరిలింగంపల్లి మున్సిపల్ కార్యాలయం సమీపంలోని మదీనగూడ మజీద్ బండ వద్ద హైడ్రా ఆపరేషన్ మొదలుపెట్టింది. సుమారు 4 ఎకరాల జంగంకుంటను ఆక్రమణదారులు మాయం చేసినట్లు అధికారులు గుర్తించారు. కబ్జాదారులు సర్వే నంబర్ 134లో మట్టి పోసి కుంటను చదును చేశారు.ఈ భూమిని ప్లాట్లుగా విభజించి అమ్మకానికి సిద్ధమయ్యారు. ఈ ఆక్రమణలపై ఇప్పటికే రెవెన్యూ అధికారులు కేసులు నమోదు చేశారు. జంగంకుంటలో రెవెన్యూ అధికారులతో కలిసి హైడ్రా టీం.. జాయింట్ ఇన్‌స్పెక్షన్ నిర్వహించింది. పోలీసుల సహకారంతో హైడ్రా సిబ్బంది.. కుంట చుట్టూ ఫెన్సింగ్ వేస్తోంది. కాగా, హైదరాబాద్‌లో ప్రకృతి వనరులు, ప్రభుత్వ ఆస్తుల రక్షణకు 2024లో హైడ్రా ఏర్పాటైంది. భూమి ఆక్రమణలు, చెరువులు, కుంటల రక్షణ, విపత్తు నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తోంది. ఇప్పటివరకు వేలాది ఎకరాల భూమిని రికవరీ చేసి, అక్రమ నిర్మాణాలను కూల్చివేసింది. ఇటీవల హైడ్రా.. నిర్మాణాలను కూల్చివేయడమే కాకుండా, తవ్వకాలు కూడా చేపట్టిన విషయం తెలిసిందే.

# మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి



**నల్లగొండ, ఫిబ్రవరి 10 :** మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌ను ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు నల్లగొండ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి.చంద్రశేఖర్ తెలిపారు. మంగళవారం ఆయన నల్లగొండ జిల్లా కేంద్రం సమీపంలోని ఆర్జాలబావి వద్ద ఉన్న స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గోదాంలో ఏర్పాటు చేసిన నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాన్ని తనిఖీ చేసి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ముందుగా సిబ్బందితో మాట్లాడుతూ పోలింగ్ సిబ్బంది ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలింగ్ ప్రక్రియను నిర్వహించాలని, అన్ని విషయాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, పోలింగ్ మెటీరియల్ ను జాగ్రత్తగా చూసుకోవాలని చెప్పారు. బ్యాలెట్ పేపర్ సీరియల్ నెంబర్, బ్యాలెట్ పేపర్ అకౌంట్, పిఓ డైరీ జాగ్రత్తగా రాయాలన్నారు. పోలింగ్ రోజున ఉదయం 6:45 గంటలకు ఏజెంట్ల ఎదురుగా బ్యాలెట్ బాక్స్ ను తెరవడం చేయాలన్నారు.ఓటు హక్కు వినియోగించుకోనున్న 3,09,097 మందిఅనంతరం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ.. ఈ నెల 11న నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు, జిల్లాలోని 6 మున్సిపాలిటీలకు మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నిర్వహించనున్నట్లు చెప్పారు. ఇందుకుగాను అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని, 161 వార్డులకు సంబంధించి 473 పోలింగ్ కేంద్రాలలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ జరగనుందని, హాలియా మున్సిపాలిటీలోని 10వ వార్డు ఎన్నిక ఏకగ్రీవం అయినందున అక్కడ ఎన్నికలు నిర్వహించడం లేదని తెలిపారు. 3 లక్షల 9 వేల 97 మంది ఓటర్లు మున్సిపల్ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోనున్నారని, ఇందుకుగాను ఓటర్లు ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించామని, ఓటరు చీటీలను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సవ్యంగా నిర్వహించేందుకు సిబ్బందిని నియమించడంతో పాటు, ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలకు కేటాయించడం జరిగిందని, డీఆర్సీ కేంద్రాల ద్వారా పోలింగ్ మెటీరియల్ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.పోలింగ్ శాతం పెంచేందుకు చర్యలుమున్సిపల్ ఎన్నికలకు 2,855 మంది సిబ్బంది సేవలను వినియోగించుకోవడం జరుగుతున్నదని, వీరందరికీ శిక్షణ ఇవ్వడం జరిగిందని చెప్పారు.

# మన్నె లక్ష్మీనర్సయ్యకు మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి నివాళి



**అర్వపల్లి, ఫిబ్రవరి 10 :** బీఆర్ఎస్ పార్టీ సూర్యాపేట జిల్లా సీనియర్ నాయకుడు, కుంచమర్తి గ్రామ మాజీ సర్పంచ్ మన్నె లక్ష్మీనర్సయ్య యాదవ్ సోమవారం రాత్రి అనారోగ్యంతో మరణించారు. ఆయన భౌతిక కాయానికి మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్ కుమార్, నాగారం సర్పంచ్ గుంటకండ్ల రామచంద్రారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యుల పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు గుండగాని సోమేష్ గౌడ్, మాజీ జడ్పీటీసీలు దావుల వీరప్రసాద్ యాదవ్, జీడి భిక్షపతి, మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్, ప్రభు, రాశీకోటి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నా జన్మలో ఇదో అద్భుత ఘట్టం




**తిరుమల, ఫిబ్రవరి 10:** ప్రముఖ తెలుగు సినీ నిర్మాత, నటుడు బండ్ల గణేశ్(కాలినడకన తిరుమలకు చేపట్టిన 'సంకల్ప యాత్ర' విజయవంతంగా పూర్తైంది. షాద్‌నగర్ నుంచి గత నెల 19న ఈ యాత్ర ప్రారంభమైంది. దాదాపు 23 రోజుల తర్వాత (మంగళవారం) తిరుమలకు సినీ నిర్మాత చేరుకున్నారు. సుమారు 540 కిలోమీటర్ల మేర పాదయాత్రగా వెళ్లి తిరుమలకు చేరుకున్నారు బండ్ల గణేశ్. (బుధవారం) ఉదయం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామిని ఆయన దర్శించుకోనున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన బండ్ల గణేశ్.. తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. యాత్రను పూర్తి చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. స్వామివారి ఆశీర్వాదంతో ఏ ఆటంకం లేకుండా 23 రోజుల్లో తిరుమలకు చేరుకున్నానన్నారు. 'నా జన్మలో ఇదో అద్భుత ఘట్టం. స్వామి వారిని నమ్ముకుని ఎవరూ నష్టపోలేదు' అని గణేశ్ చెప్పారు. ఈ జన్మాంతం స్వామి వారికి రుణపడి ఉంటానని.. శ్రీవారి సేవ చేసుకుంటానని బండ్ల గణేశ్ భక్తిభావంతో అన్నారు. కాగా.. ఈ రోజు ఉదయం అలిపిరి చేరుకున్న బండ్ల గణేశ్.. అక్కడ పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో టీడీపీ కీలక నేతలు పాల్గొన్నారు. ఆ తర్వాత అలిపిరి నుంచి తిరుమలకు వెళ్లనున్నారు.

# మహాశివరాత్రికి 618 బస్సుల ఏర్పాటు

**వాటిల్లోనూ మహిళలకు ఉచితం**

**జిల్లా ప్రజా రవాణా అధికారి అజిత కుమారి**




**నరసరావుపేట(అమరావతి):** మహాశివరాత్రి సందర్భంగా పల్నాడు, గుంటూరు, ప్రకాశం, బాపట్ల జిల్లాల నుంచి కోటప్పకొండకు వచ్చే భక్తుల సౌక ర్యార్థం 618 బస్సులు ఏర్పాటు చేస్తున్నామని డీపీటీవో టీ అజిత కుమారి తెలిపారు. సోమవారం నరస రావుపేటలోని జిల్లా ప్రజా రవాణా అధికారి కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. ప్రత్యేక బస్సుల్లోనూ స్త్రీ శక్తి పథకం అమలవుతుందని వివరిం చారు. కోటప్పకొండ దిగువ నుంచి పైకి భక్తులను చేరవేసేందుకు 95 బస్సులు ఏర్పాటు చేశామన్నారు. దీంతో పాటు నరసరావుపేట బస్టాండ్ నుంచి 213, చిలకలూరిపేట నుంచి 121, వినుకొండ నుంచి 50, అద్దంకి నుంచి 39, చీరాల నుంచి 50, ఒంగోలు నుంచి 50 బస్సులను సంస్థ ఏర్పాటు చేసిందన్నారు. అలాగే నరసరావుపేట డిపో పరిధిలో 1800 మంది, చిలకలూరిపేట డిపో పరిధిలో 750 మంది ఉద్యోగులు పనిచేస్తారన్నారు. కోటప్పకొండ, చిలకలూరి పేట, నరసరావుపేటలలో మొత్తం ఆరు ప్రత్యేక బస్‌స్టేషన్లు నిర్వహిస్తున్నామన్నారు. కోటప్పకొండ ఎగువకు, దిగువకు రాక పోకలు సాగించే బస్సులోనూ మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తున్నట్టు చెప్పారు. ఏడాది కోటప్పకొండ నుంచి నరసరావుపేటకు తిరుగు ప్రయాణంలో బస్‌స్టేషన్‌ను పెట్లూరివారిపాలెం రోడ్డు మార్గంలో ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ ఏడాది కూడా నరసరావుపేట నుంచి కొండ వరకు రూ. 30లు, కొండ దిగువ నుంచి పైకి రూ. 25లు ఛార్జీలు వసూలు చేస్తామని చెప్పారు.

# శివరాత్రి నాటికి ఆలయాల్లో పటిష్ఠ చర్యలు తీసుకోండి



**అమరావతి, ఫిబ్రవరి 10:** శ్రీశైలం సహా వివిధ శివాలయాల్లో భక్తుల రద్దీ, వసతులపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళ వారం) సమీక్ష నిర్వహించారు. శివారాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీశైలం మల్లికార్జున స్వామి దేవస్థానంలో భక్తుల రద్దీ, సౌకర్యాలపై మంత్రులు, ప్రధాన కార్యదర్శి, డీజీపీలతో పాటు ఇతర అధికారులతో ఢిల్లీ నుంచి సీఎం సమీక్షించారు. శివరాత్రి నాటికి ఆలయంలో భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశమున్న నేపథ్యంలో పటిష్ఠ చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీచేశారు. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, హోం మంత్రి అనిత.. ప్రత్యేక శ్రద్ధతో ఏర్పాట్లు, వసతులపై అధికారులతో పర్యవేక్షించాలని సీఎం సూచించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. అలాగే, దూరప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు త్వరితగతిన దర్శనం పూర్తయ్యేలా.. సరైన వసతి లభించేలా కార్యచరణ అమలు చేయాలని ఆదేశించారు. దీక్షలు, మాలధారణలతో ఎంతో కష్టపడి ఆలయానికి చేరుకునే భక్తులకు ఇబ్బంది కలిగేలా, అగౌరవపరిచేలా ఎవరూ వ్యవహరించకూడదని స్పష్టం చేశారు. రోజు రోజుకూ దేవాలయాల్లో పెరుగుతున్న భక్తుల రద్దీకి అనుగుణంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని చంద్రబాబు సూచించారు. శివరాత్రి పర్వదినం వంటి సందర్భాల్లో అన్ని విభాగాలు పూర్తి సమన్వయంతో పనిచేసేలా ఇప్పటి నుంచే పర్యవేక్షించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్‌కు ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు.

# పాల వ్యాన్‌లో రేషన్ బియ్యం తరలింపు కేసు నమోదు



**తిరుపతి, ఫిబ్రవరి 10:** రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న ముఠా గుట్టును తిరుపతి పోలీసులు రట్టు చేశారు. చంద్రగిరి మండలం గాదంకి టోల్ ప్లాజా వద్ద మంగళవారం పోలీసులు చేపట్టిన తనిఖీల్లో.. పాల వ్యాన్‌లో అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్నట్లు గుర్తించారు. ఈ ఘటనకు సంబంధించి వ్యాన్ డ్రైవర్‌తో పాటు మరో వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. తిరుపతి నుంచి కర్ణాటకకు ఈ బియ్యాన్ని తరలిస్తున్నట్లు విచారణలో తేలిందన్నారు. బియ్యంతో సహా వాహనాన్నీ స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. స్వాధీనం చేసుకున్న రేషన్ బియ్యం సుమారు 5 టన్నులు ఉంటుందని పోలీసులు పేర్కొన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామన్నారు. ఈ వ్యవహారం వెనుక ఉన్నవారిని పట్టుకునేందుకు దర్యాప్తు ముమ్మరం చేశామన్నారు. అయితే.. తిరుపతి పరిసర ప్రాంతాల నుంచి ఎర్రచందనం, కలప తదితర వస్తువులను అక్రమంగా పెద్దఎత్తున తరలిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో జిల్లాలోని పలు కీలక ప్రాంతాలు సహా రాష్ట్ర సరిహద్దుల్లో పోలీసులు తనిఖీలు చేపట్టారు.

# కేంద్ర మంత్రి సీఆర్‌పాటిల్‌తో సీఎం చంద్రబాబు భేటీ పోలవరంపై ప్రధానంగా చర్చ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా ఉన్నారు. ఇందులో భాగంగా మంగళవారం ఉదయం కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో ) సీఎం సమావేశమయ్యారు. ఏపీలోని వివిధ సాగునీటి ప్రాజెక్టుల అనుమతులు, ఆర్థిక సాయం, అంతర్రాష్ట్ర నీటి వివాదాల పరిష్కారంపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చ జరిగింది. రాష్ట్ర ప్రయోజనాలు, రైతుల భవిష్యత్, తాగునీటి భద్రతకు ఇవి ఎంతో ముఖ్యమని సీఎం వివరించారు. వివిధ ప్రాజెక్టులకు కేంద్ర సాయంపై పెండింగ్‌లో ఉన్న అంశాలతో పాటు, అంతర్రాష్ట్ర నీటి వివాదాల పరిష్కారంపైనా సవివరంగా చర్చించారు ముఖ్యమంత్రి. సీఎం చంద్రబాబు ఈ భేటీలో పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన ముఖ్య అంశాలను ప్రస్తావించారు. పోలవరం ప్రాజెక్టుపై ఉన్న స్టాప్ వర్క్ ఆర్డర్‌ను(రాజెూ) శాశ్వతంగా ఎత్తివేసేలా కేంద్రం నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ ఆర్డర్ వల్ల ప్రాజెక్టు అమలులో తీవ్ర అవరోధాలు ఏర్పడుతున్నాయని వివరించారు. పోలవరం కుడి, ఎడమ ప్రధాన కాలువల సామర్థ్యం పెంపు వల్ల పెరిగిన వ్యయాన్ని రీయింబర్స్‌మెంట్ చేయాలన్నారు. అలాగే ఫేజ్-×× పనులకు ఆర్థిక సహాయం అందించాలని



విజ్ఞప్తి చేశారు. ఫేజ్‌లో భూసేకరణ, పునరావాసం, రక్షణ కట్టలు వంటి పనులు చేపట్టాల్సి ఉందని, దీనికి అదనంగా సుమారు రూ. 32,000 కోట్ల నిధులు అవసరమని ముఖ్యమంత్రి తెలిపారు. గోదావరి వరద జలాలను వర్షాభావ ప్రాంతాలకు తరలించే లక్ష్యంతో ప్రతిపాదిత పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుపైనా చర్చ జరిగింది. తాగు, సాగునీరు, పరిశ్రమల అవసరాలు తీర్చే కీలక ప్రాజెక్టుగా చెప్పుకొచ్చారు సీఎం. జాతీయ నదుల అనుసంధాన విధానంలో భాగంగా దీనికి అనుమతులు మంజూరు చేసి సాంకేతిక, ఆర్థిక సాయం అందించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్-ఒడిశా మధ్య వంశధార నీటి వివాదం పరిష్కారించాలని కోరారు. వంశధార నీటి వివాద ట్రిబ్యునల్ (వీడబ్ల్యూడీటీ) తుది నివేదికను వెంటనే గెజిట్‌లో ప్రచురించాలని, దీని ఆధారంగా నేరడి బ్యారేజ్ నిర్మాణానికి మార్గం సుగమం చేయాలని ముఖ్యమంత్రి విన్నవించారు. గోదావరి జలాల పంపకంపై ఆంధ్రప్రదేశ్-తెలంగాణ మధ్య కొనసాగుతున్న వివాదంపై కూడా చర్చించారు. ఈ వివాదం పరిష్కారం కోసం గోదావరి నీటి వివాదాల ట్రిబ్యునల్‌ను తక్షణమే ఏర్పాటు చేయాలన్నారు సీఎం. ఎగువ కృష్ణాపై కర్ణాటక ప్రభుత్వం ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంపునకు చేపట్టిన చర్యలపై సీఎం తీవ్ర అభ్యంతరం తెలిపారు. ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంచడం వల్ల ఆంధ్రప్రదేశ్‌కు వచ్చే దిగువ ప్రవాహ జలాలపై తీవ్ర ప్రభావం పడుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఈ సమావేశంలో కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, ఏపీ ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్, టీడీపీ ఎంపీలు, ఇరిగేషన్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# మిర్చియార్డు నూతన పాలకవర్గం నియామకం

**చైర్మన్‌గా కుర్రా అప్పారావు**

**అధికారికంగా వెలువడిన ఉత్తర్వులు**

**20న ప్రమాణ స్వీకారం**

**గుంటూరు:** గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ(మిర్చియార్డు) నూతన పాలకవర్గం నియామకం పూర్తి అయింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆమోదంతో రాష్ట్ర వ్యవసాయ, సహకార(మార్కెటింగ్) శాఖ సోమవారం అధికారికంగా జీవో నంబరు 89ని విడుదల చేసింది. కమిటీకి గౌరవ చెర్‌పర్సన్‌గా గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి, చైర్మన్‌గా కుర్రా అప్పారావు, వైస్ చైర్‌పర్సన్‌గా బిట్రగుంట మల్లికని నియమించింది. సభ్యులుగా కొనకళ్ల వెంకట సత్యన్నారాయణ, ముడావత్ మంగాబాయి, మొహమ్మద్ హాఫీజ్, మేళం సైదయ్య, షేక్ ఖాదర్ బీ, బత్తుల జాన్ సైదా, దర్శనపు విజయమ్మ, ఇమ్మడి వెంకటలక్ష్మి, డాకుమళ్ల భాగ్యారావు, కుత్తూరు శ్రావణ కుమారి, కటకంశెట్టి విజయలక్ష్మి, చంద్రగిరిబాబు, నక్కల వంశీకృష్ణ, డీసీఎంఎస్ చైర్మన్ వడ్రాణం హరిబాబు, పశు సంవర్ధక శాఖ



ఏడీ, గుంటూరు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, జిల్లా అగ్రిట్రేడ్, మార్కెటింగ్ అధికారిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కమిటీ పదవీకాలాన్ని ప్రాథమికంగా ఏడాది పాటు పేర్కొంటూ మార్కెటింగ్ శాఖ ఎక్స్ అఫీషియో స్పెషల్ సీఎస్ బుడితి రాజశేఖర్ ఉత్తర్వులు జారీ చేశారు. 20న ప్రమాణ స్వీకారంమిర్చియార్డు పాలకవర్గం నియామకానికి సంబంధించి అధికారిక ఉత్తర్వులు వెలవడిన నేపథ్యంలో గతంలో ఎప్పుడూ లేని విధంగా ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించాలని చైర్మన్‌గా నియామకం పొందిన కుర్రా అప్పారావు నిర్ణయించారు. ఈ నెల 20న గుంటూరు పశ్చిమ నియోజక వర్గంలోని చేబ్రోలు హనుమయ్య గ్రౌండ్స్‌లో భారీ ఎత్తున ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌తో పాటు ఉమ్మడి గుంటూరు జిల్లా నుంచి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరు కానున్నారు. ఇందుకోసం భారీగా ఏర్పాట్లు చేయాలని భావిస్తున్నారు. ఎన్‌డీఏ కూటమి ఐక్యతని చాటి చెప్పేలా మిర్చి యార్డు పాలకవర్గం ప్రమాణ స్వీకారం ఉంటుందని మూడు పార్టీల నేతలు తెలిపారు. కమిటీలో దామాషా ప్రకారం తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులకు పదవులు కేటాయించారు. చైర్మన్ సీటుని తెలుగుదేశం పార్టీకి కేటాయించగా వైస్ చైర్‌పర్సన్ పదవిని జనసేనకు ఇచ్చారు. అలానే డైరెక్టర్ పదవుల్లో బీజేపీకి సముచిత స్థానం కల్పించారు. ఈ నేపథ్యంలో ప్రమాణ స్వీకారం రోజున భారీ ఎత్తున ర్యాలీలు కూడా గుంటూరు నగరంలో నిర్వహించనున్నారు.

# ఏపీలో కొత్తగా నాలుగు వరుసల రైల్వే లైన్‌లు

**అమరావతి, ఫిబ్రవరి 10:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రైల్వే ప్రాజెక్టులు, హైవేలపై కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో సరకు రవాణాను మరింత వేగవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నుంచి నెల్లూరు వరకు రైల్వే లైన్లను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఈ రూట్‌లో రైల్వే లైన్లు 4 వరుసలకు పెరిగితే రవాణా మరింత వేగవంతం అవుతుందన్నారు. అయితే ప్రస్తుతం విజయవాడ నెల్లూరు మధ్య మూడో రైల్వే లైన్ పూర్తి చేశారు. చంద్రబాబు అమరావతిలో మంత్రులు, కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. కేంద్రం సహకారంతో రాష్ట్రంలో 774 ఆర్వోబీలు, ఆర్‌యూబీలు నిర్మిస్తున్నామన్నారు. ఈ పనులు పూర్తి చేస్తే రైల్వే లెవెల్ క్రాసింగ్స్ సమస్య ఉండవు అన్నారు. కేంద్రం చేపట్టే రైల్వే ప్రాజెక్టులు, నేషనల్ హైవేలకు నిధుల విషయంలో ఇబ్బంది ఉండదని.. కానీ కలెక్టర్లు మాత్రం భూసేకరణపై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టాలని సూచించారు. కలెక్టర్లు గడువులోగా భూములు సేకరించేలా చూడాలన్నారు. కేంద్రం బుల్లెట్ రైళ్ల కారిడార్‌లను ప్రకటించిందని.. హైదరాబాద్ టు బెంగళూరు, హైదరాబాద్ టు చెన్నై వయా అమరావతి, చెన్నై టు బెంగళూరు రూట్లలోని కారిడార్లతో ఏపీకి ప్రయోజనం ఉంటుందన్నారు. ఈ మూడు రూట్లలో బుల్లెట్ రైళ్లు ఏపీ మీదుగా వెళతాయన్నారు. రాష్ట్రంలో సరుకు రవాణా కూడా చాల కీలకమని.. అందుకే రైల్వే




ప్రాజెక్టులు, నేషనల్ హైవేలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. రాష్ట్రం నుంచి పంటలు రవాణా దేశ, విదేశాలకు చేసేందుకు లాజిస్టిక్స్ సదుపాయం ఉండాలన్నారు. ఇప్పటికే అనంతపురం జిల్లా నుంచి అరటిని రైళ్ల ద్వారా రవాణా చేస్తున్న విషయాన్ని చంద్రబాబు ప్రస్తావించారు. 'రూ. 1,000 కోట్లతో రోడ్ల మరమ్మతులు చేశాం..మరో రూ. 3 వేల కోట్లు ఖర్చు చేసి రోడ్లను నిర్మిస్తున్నాం. పల్లె పండుగ ద్వారా రూ. 4 వేల కోట్లు ఖర్చు పెట్టి గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నాం. జీ రామ్ జీ పథకాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలి. 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎం ఈ పార్కులు పెడుతున్నాం. రూ. 20 లక్షల కోట్ల పెట్టుబడుల ద్వారా 23 లక్షల మందికి ఉద్యోగాలు రానున్నాయి. జల్ జీవన్ మిషన్ పథకాన్ని గతంలో అస్తవ్యస్తం చేశారు. దాన్ని సరిదిద్ది రూ. 25 వేల కోట్లతో ఇంటింటికీ కుళాయి ద్వారా సురక్షిత తాగునీరు ఇస్తాం. సంజీవని ప్రాజెక్టు ద్వారా డిజిటల్ హెల్త్ కేర్ నిర్వహించాలని నిర్ణయించాం. యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్ ద్వారా రాష్ట్రంలో ప్రతీ ఒక్కరికీ ఉచితంగా ఆరోగ్య భీమా కల్పిస్తున్నాం' అన్నారు చంద్రబాబు. 'పోలవరం ప్రాజెక్టును 2027 పుష్కరాల నాటికి పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. రూ. 440 కోట్లతో కట్టిన డయాఫ్రమ్ వాల్ ను గత పాలకులు ధ్వంసం చేశారు. ఇప్పుడు అదనంగా రూ. 1000 కోట్ల మేర దాని నిర్మాణానికి ఖర్చు అవుతోంది. అమరావతి రాజధానిని శ్మశానమని, ఎడారని అన్నారు. వచ్చే మూడేళ్లలో మోస్ట్ లివబుల్ సిటీగా మారుస్తాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి సహకారం అందించటంతో విశాఖ స్టీల్ ప్లాంట్ లాభాల బాటలో పడింది. అంతా టీమ్ స్పిరిట్ తో పని చేయాలి. ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు ఇచ్చే విధంగా ముందుకు వెళ్లాలి. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్సు పాలనలో రావాలని అందరినీ కోరుతున్నాను. అవుట్ డేటెడ్, అవసరం లేని చట్టాలను సమీక్షించుకుని ముందుకు వెళ్దాం. మెరుగైన ఫలితాలు సాధించడానికి లక్ష్యాలు నిర్దేశించుకుని అంతా కలిసి పని చేద్దాం. 2026-27లో అనుకున్న లక్ష్యాలను సాధించేలా కార్యాచరణ ఉండాలి' అని దిశా నిర్దేశం చేశారు ముఖ్యమంత్రి.

# నియోజకవర్గానికి ఫస్ట్ ర్యాంక్ సుజనా చౌదరి రియాక్షన్

**విజయవాడ, ఫిబ్రవరి 10:** తన నియోజకవర్గంలో 'నో దందా, నో చందా' అనే నినాదంతో ముందుకు వెళ్తున్నామని విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి చెప్పారు. తన నియోజకవర్గానికి ఫస్ట్ ర్యాంక్ రావడం ఆనందంగా ఉందన్నారు. మొత్తం 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో విజయవాడ పశ్చిమ నియోజకవర్గానికి ఫస్ట్ ర్యాంక్ రావడంపై ఎమ్మెల్యే సుజనా చౌదరి మంగళవారం స్పందించారు. ఈ నియోజకవర్గానికి తాను చేసింది తక్కువే అని.. చేయాల్సింది ఎక్కువే ఉందని తెలిపారు. నియోజకవర్గంలో చందా.. దందా లేకుండా దాదాపుగా నియంత్రించామని విశ్వాసం వ్యక్తం చేశారు. ర్యాంకింగ్ అనేది ప్రభుత్వ పథకాలు ఏ విధంగా అమలయ్యాయనే దాని మీద ఇచ్చారని ఎమ్మెల్యే సుజనా చౌదరి వివరించారు. ఎమ్మెల్యేగా తనకు కూడా ఫస్ట్ టైమ్ అని.. అలాగే నియోజకవర్గ ప్రజలంతా తనకు సహకరించారని సంతోషం వ్యక్తం చేశారు. కూటమిలోని మూడు పార్టీల వారు కలిసి పని చేశారని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో.. తొలిసారిగా ఈ నియోజకవర్గంలో పర్యటించానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుజనా చౌదరి గుర్తు చేశారు. ఆ తర్వాత



నిరంతరం నియోజకవర్గంలో పర్యటిస్తూనే ఉన్నానని వివరించారు. ఈ నియోజకవర్గంలో తాను చేసింది 25 శాతం లేదా 30 శాతం మాత్రమేనని.. ఇంకా చేయాల్సింది 75 శాతం మిగిలి ఉందన్నారు. ఆ దిశగా పని చేస్తున్నట్లు తెలిపారు. ?ఎమ్మెల్యేగా అన్నీ మనమే చేయలేమని.. డెలిగేట్ ద్వారా పని చేయించగలమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను అనుసంధానం చేయడానికి ఎంత వీలు అయితే అంత చేస్తున్నామన్నారు. ఇప్పటికే ఉన్న పథకాలు తీసుకొని.. ఇంకా చాలా వరకు మెరుగు పరిచామని వివరించారు. స్థానిక ప్రజల జీవన ప్రమాణాలు ఏ విధంగా పెంచాలనే దిశగా ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా తన ఫోకస్ ప్రివెంటివ్ సిక్నెస్ మీదనేనని చెప్పారు. ఆ ?తర్వాత ప్రెగ్నెంట్ ఉమెన్.. పని మానేసి హాస్పిటల్స్ వెళ్లకుండా మెటర్నిటీ సెంటర్స్ పెడితే ఇంకా ఈజీగా ఉంటుందని చెప్పారు. దీంతో పాటు పాఠశాలలో మెరుగైన సౌకర్యాల కోసం.. ఎన్జీవోస్‌తో మాట్లాడి ఐవోటి, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లాంటివి ప్రవేశపెడతామన్నారు. ఆ తర్వాత మొబైల్ హెల్త్ వ్యాన్స్ పెట్టామని తెలిపారు. వీలైనంత వరకు తాను సుజనా ఫౌండేషన్ వారితో మాట్లాడానన్నారు. అందుకు డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, భాగ్యనగర్ గ్యాస్ తదితర సంస్థలు సహకరించాయన్నారు. మిగిలిన ఫార్మా కంపెనీలతో కూడా తాను కాంటాక్ట్ చేస్తూ ఉన్నానని చెప్పారు. ప్రజల సమస్యలపై అందుబాటులో ఉండటం కోసం 'సుజనా మిత్ర' పేరుతో ప్రతి డివిజన్‌లో ఒక కార్యాలయం ఏర్పాటు చేసి.. సిబ్బందిని నియమించామని వివరించారు. నేతలంతా, మత, ప్రాంతాలకు అతీతంగా పని చేస్తున్నారని చెప్పారు.

# ఏపీ ప్రజలకు మరో షాక్ ఆ భూముల్ని రిజిస్ట్రేషన్ చేయరు

**అమరావతి, ఫిబ్రవరి 10:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరోసారి కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో ఫ్రీహోల్డ్ భూములకు సంబంధించి కీలక ఆదేశాలు జారీ చేసింది. ఏపీ 1908 రిజిస్ట్రేషన్ చట్టం అమలులో ఉండగా.. అయితే సెక్షన్ 22ఏకు సంబంధించిన భూములు ఉన్నాయి. అయితే భూముల్ని ఫ్రీహోల్డ్‌గా మార్చడంతో పాటుగా భూ ఆక్రమణలకు సంబంధించిన అంశాలపై విచారణ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ విచారణకు సంబంధించిన గడువును మరోసారి పొడిగించారు.. రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి సాయిప్రసాద్ మరో నెల పాటూ పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ భూములకు సంబంధించి విచారణ కోసం గతంలో మూడు నెలల గడువు ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే ఆ కాలపరిమితి ఈ నెల 9తో ముగిసింది.. కానీ ఇప్పటికీ ఆ భూములకు సంబంధించిన విచారణ ముగించలేదు. అంతేకాదు దీనికి సంబంధించిన నివేదికలు కూడా సమర్పించలేదు. ఈ క్రమంలోనే మరోసారి నెల పాటూ విచారణ గడువు పొడిగించారు. ఇంతకుముందే అలాంటి భూముల రిజిస్ట్రేషన్లు తాత్కాలికంగా నిలిపివేసిన సంగతి తెలిసిందే. గతంలోనే ఈ భూములకు సంబంధించి రిజిస్ట్రేషన్ల కోసం వచ్చిన పత్రాలకు క్రమసంఖ్య కేటాయించవద్దని ఆదేశించారు. తాజాగా విచారణ గడువు పెంచడంతో రిజిస్ట్రేషన్‌లకు సంబంధించిన ఆంక్షలు కూడా కొనసాగుతాయి. ఈ మేరకు 'రాష్ట్రవ్యాప్తంగా జిల్లా రిజిస్ట్రార్లు ఈ విషయంలో తదుపరి చర్యలు తీసుకుని నివేదిక సమర్పించాలి' ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్

# ఓం బిర్లాతో భేటీ తర్వాతే అవిశ్వాస తీర్మానంపై తుది నిర్ణయం: విపక్షాలు



**న్యూఢిల్లీ:** లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాతో భేటీ అయిన తర్వాతనే, ఆయనపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలా వద్దా అనే విషయంపై తుది నిర్ణయం తీసుకోవాలని ప్రతిపక్షాలు భావిస్తున్నట్లు తెలుస్తోంది. మంగళవారం ఉదయం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఫ్లోర్ లీడర్స్ సమావేశంలో ఈ అంశంపై సుదీర్ఘంగా చర్చించారు. తమ అభ్యంతరాలపై ప్రభుత్వం స్పందించే తీరును బట్టి తదుపరి నిర్ణయం తీసుకోవాలని విపక్ష కూటమి భావిస్తున్నట్లు సమాచారం.రాహుల్‌కు అవకాశం ఇస్తే!సోమ వారమే కాంగ్రెస్ ఎంపీలు, లోక్‌సభ స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం నోటీసుపై సంతకాలు చేశారు. ఈ తీర్మానా నికి సమాజ్‌వాదీ పార్టీ (ఎస్‌పీ), డీఎంకే మద్దతు ఇచ్చినట్లు తెలుస్తోంది. అయితే తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) మాత్రం ఈ నోటీసుపై సంతకం చేయలేదు. ఇక్కడ ఆసక్తికర విషయం ఏమిటంటే, రాహుల్ గాంధీ కూడా దీనిపై ఇంకా సంతకం చేయలేదని తెలుస్తోం ది.కాగా, లోక్ సభ సజావుగా సాగేలా చర్చించేందుకు స్పీకర్ ఓం బిర్లా మంగళవారం మధ్యాహ్నం 12:30 గంటలకు ప్రతిపక్ష నేతలను సమావేశానికి ఆహ్వానించారు. ఈ భేటీ అనంతరం రాహుల్‌కు మాట్లాడే అవకాశం ఇస్తే వెనక్కు తగ్గాలని కాంగ్రెస్ యోచిస్తున్నట్లు తెలుస్తోంది. లేనిపక్షంలో మధ్యాహ్నం 1 గంటకు లోక్‌సభ సెక్రటరీ జనరల్ ఉత్పల్ కుమార్ సింగ్‌కు నోటీసు అందజేయాలని విపక్షాలు భావిస్తున్నాయి.ఇంతకీ ఏం జరిగిందిరాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మాట్లాడాల్సి ఉంది. అయితే ఆయన 2020లో చైనాతో జరిగిన ఘర్షణపై భారత్ మాజీ సైన్యాధిపతి ఎంఎం నరవణె రాసిన పుస్తకంలోని అంశాలను ప్రస్తావించడానికి ప్రయత్నించారు. దీనితో ఇంకా అధికారికంగా ప్రచురించని పుస్తకంలోని అంశాలను సభలో చెప్పకూడదంటూ స్పీకర్? రూలింగ్ ఇచ్చారు. దీనిలో ప్రధాన ప్రతిపక్ష నేతను మాట్లాడకుండా స్పీకర్ అడ్డుకుంటున్నారని, ఆయనపై మోదీ సర్కార్ ఒత్తిడి ఉందంటూ ప్రధానులపై అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేసిన బీజేపీ ఎంపీలను వదిలేసి, 8 మంది ఇండియా కూటమి ఎంపీలను సస్పెండ్ చేశారని విపక్షాలు విమర్శిస్తున్నాయి. కాంగ్రెస్ మహిళా ఎంపీలపై నిరాధారమైన ఆరోపణలు చేసిన బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబేపై చర్యలు తీసుకోకపోవడాన్ని ప్రశ్నిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలని సోమవారం ప్రతిపక్షాలు సిద్ధమయ్యాయి. రాజ్యాంగంలోని అధికరణ 94సీ కింద ఈ నోటీసు ఇవ్వాలని నిర్ణయించినట్లు, దీనిపై ఇప్పటికే 100 మందికిపైగా ఎంపీలు సంతకాలు చేసినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.

# ఎంఎం నరవణె పుస్తకం ప్రచురితం కాలేదు- అనధికారిక కాపీలు ప్రచారంలో ఉన్నాయి : పెంగ్విన్ ర్యాండమ్ హౌస్




**న్యూఢిల్లీ:** భారత సైన్యం మాజీ అధిపతి జనరల్ మనోజ్ ముకుంద్ నరవణె రచించిన 'ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ" పుస్తకం ఇప్పటికి వరకు ప్రచుతరితం కాలేదని పెంగ్విన్ ర్యాండమ్ హౌస్ ఇండియా వెల్లడించింది. ఆ పుస్తకం ప్రచురణ హక్కులు తామే కలిగి ఉన్నామని, అది ముద్రితంగానూ, డిజిటల్ రూపంలోనూ విడుదల కాలేదని స్పష్టం చేసింది. నరవణె పుస్తక కాఫీలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయని వార్తలు వచ్చిన నేపథ్యంలో ఈ వివరణ ఇస్తూ ఒక ప్రకటనను విడుదల చేసింది.'జనరల్ మనోజ్ ముకుంద్ నరవణే గారి పుస్తకం 'ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టిని'కి పెంగ్విన్ ర్యాండమ్ హౌస్ ఇండియా మాత్రమే ప్రచురణ హక్కులు కలిగి ఉంది. ఈ పుస్తకం ఇప్పటివరకు ప్రచురణలోకి వెళ్లలేదని స్పష్టంగా తెలియజేస్తున్నాం. మా సంస్థ ద్వారా ఎలాంటి కాపీ ప్రింట్ లేదా డిజిటల్ అయినా ప్రచురించబడలేదు. అలాగే పంపిణీ లేదా అమ్మకానికి ప్రజలకు అందుబాటులో ఉంచలేదు. ప్రస్తుతం ఎక్కడైనా ఈ పుస్తకానికి సంబంధించిన పూర్తి లేదా భాగస్వామ్య కాపీలు, ముద్రిత రూపంలో, పీడీఎఫ్‌గా, లేదా ఆన్‌లైన్‌లో చలామణిలో ఉంటే అవి పీఆర్?హెచ్?ఐ కాపీరైట్ ఉల్లంఘనగా పరిగణిస్తాం అలాంటి ప్రసారం వెంటనే నిలిపివేయాలి. అనధికారిక ప్రచారంలో ఉన్న కాపీలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం' అని పెంగ్విన్ ర్యాండమ్ హౌస్ ప్రకటనలో పేర్కొంది.ఢిల్లీ పోలీసులు ఎఫ్ఐఆర్అయితే సోషల్ మీడియాలో ఈ పుస్తకం సంబంధించిన కాపీలు చక్కర్లు కొడుతున్నాయి. దీనిపై సోమవారం ఢిల్లీ పోలీసులు ఎఫ్?ఐఆర్ నమోదు చేశారు. సంబంధిత అధికారుల అనుమతి లేకుండానే ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ పుస్తకం సోషల్ మీడియా వేదికలు, ఆన్‌లైన్ వార్తా సంస్థల ద్వారా ప్రచారంలో ఉండటాన్ని ఢిల్లీ పోలీసులు పరిగణనలోకి తీసుకున్నట్లు అధికారిక ప్రకటనను విడుదల చేశారు. ఈ పుస్తక ప్రచురణకు సంబంధిత అధికారుల నుంచి అనుమతి ఇంకా లభించాల్సి ఉందని కూడా తమ దృష్టికి వచ్చిందని పోలీసులు చెప్పారు.ఈ విషయంపై విచారణ జరపగా పెంగ్విన్ రాండమ్ హౌస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ప్రచురణకు ముందు పీడీఎఫ్ ప్రతి కొన్ని వెబ్‌సైట్‌లలో అందుబాటులో ఉందని తేలిందని పోలీసులు తెలిపారు. కొన్ని మార్కెటింగ్ వేదికలు ఈ పుస్తకానికి సంబంధించిన కవర్ పేజీని కూడా ప్రదర్శిస్తూ పుస్తకం కొనుగోలుకు అందుబాటులో ఉందన్న భావన కలిగిస్తున్నాయని పోలీసులు వివరించారు. దీనిపై కేసు నమోదు చేసిందని చెప్పారు. ఈ వ్యవహారంపై పూర్తిగా దర్యాప్తు జరుపుతామని స్పష్టం చేసింది.లోక్‌సభలో రచ్చగత వారం లోక్‌సభలో నరవణె వెల్లడించిన వివరాలపై లోక్‌సభలో గత వారం భారీ స్థాయిలో రచ్చ జరిగింది. గత వారం పార్లమెంట్ ఆవరణలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఈ పుస్తకానికి సంబంధించినట్లు భావిస్తున్న ఒక కాపీని చూపించారు. ఫిబ్రవరి 2 నుంచి లోక్‌సభలో దీని గురించి ప్రస్తావించేందుకు రాహుల్ గాంధీ ప్రయత్నించారు. పుస్తకాన్ని మోదీకే అందిస్తానంటూ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ దాని ప్రతిని సభకు తీసుకొచ్చారు. అయితే చైనా దళాలతో భారత బలగాల ఘర్షణకు సంబంధించి వివాదాస్పద విషయాలు వెల్లడించిన ఈ పుస్తకం ఇంకా ప్రచురణకే నోచుకోలేదని లోక్‌సభలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఇంకా ప్రచురణకు నోచుకోని పుస్తకంలోని విషయాలను సభలో ప్రస్తావించడానికి వీల్లేదంటూ రాహుల్ గాంధీ మాట్లాడేందుకు స్పీకరు అనుమతించలేదు.

# నెహ్రూ నిర్మించిన పార్లమెంటరీ వ్యవస్థ ఇప్పుడు పూర్వ వైభవాన్ని కోల్పోయింది



**న్యూఢిల్లీ:** నెహ్రూ నిర్మించిన పార్లమెంటరీ వ్యవస్థ ఇప్పుడు తన పూర్వ వైభవాన్ని కోల్పోయి, వెలవెలబోతోందని కాంగ్రెస్ విమర్శించింది. 1954లో అప్పటి స్పీకర్ తొలగింపు తీర్మానంపై చర్చ సందర్భంగా, ప్రతిపక్షాలకు ఎక్కువ సమయం కేటాయించాలని ఆనాటి ప్రధాని జవహర్?లాల్ నెహ్రూ చెప్పిన ఉదంతాన్ని కాంగ్రెస్ గుర్తు చేసింది. చర్చలు చేయడం, ప్రతిపక్షాలు చెప్పింది వినడం, సయోధ్య కుదర్చడం మొదలైన వాటి ద్వారా నెహ్రూ నిర్మించిన పార్లమెంట్ వ్యవస్థ, ప్రస్తుతం తన పూర్వ వైభవాన్ని కోల్పోయిందని, మోదీ నేతృత్వంలోని ఎన్‌డీఏ సర్కార్‌పై విమర్శలు గుప్పించింది.గత గురువారం రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ పెట్టారు. అయితే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని, ఇతర ప్రతిపక్ష నేతలను కానీ మాట్లాడనివ్వకుండా స్పీకర్ అడ్డుకున్నారని విపక్షాలు ఆరోపించాయి. అలాగే స్పీకర్ ఓం బిర్లా, మాజీ ప్రధానులపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన బీజేపీ ఎంపీలను విడిచిపెట్టి, 8 మంది ఇండియా కూటమి ఎంపీలను సస్పెండ్ చేశారని నిరసన వ్యక్తం చేశాయి. ఇప్పుడు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టే యోచన చేస్తున్నాయి.ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి (కమ్యునికేషన్స్) జైరాం రమేశ్ సోషల్ మీడియా వేదికగా కీలక వ్యాఖ్యలు చేశారు. 1954 డిసెంబర్ 18 నాటి లోక్‌సభ చర్చల వివరాలను ఎక్స్‌లో పోస్టు చేశారు. అందులో ఆనాటి స్పీకర్? జీ.వీ.మౌలాంకర్ తొలగింపు తీర్మానంపై ఎలా చర్చ జరిగిందో ఆయన వివరించారు. ఆనాటి చర్చలకు సంబంధించిన ఓ స్క్రీన్‌షాట్‌లను కూడా ఆయన జతచేశారు."1954లో ఆనాటి లోక్‌సభ స్పీకర్ జీ.వీ.మౌలాంకర్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టారు. దీనిపై చర్చ కోసం డిప్యూటీ స్పీకర్? 2 గంటల సమయం కేటాయించారు. అప్పుడు ఆనాడి భారత ప్రధాని జవహర్?లాల్ నెహ్రూ జోక్యం చేసుకుని, 'అధ్యక్షా, ఈ ప్రత్యేక సమయంలో ప్రభుత్వం కంటే ప్రతిపక్షానికే ఎక్కువ సమయం ఇవ్వాలని నేను కోరుతున్నాను. మావైపు ఉన్న గౌరవ సభ్యులు చర్చల కోసం ఎక్కువ సమయం తీసుకోకూడదని నేను ఆశిస్తున్నాను. మేము చెప్పాల్సింది చెబుతాం కానీ, ప్రతిపక్షాలకే ఎక్కువ సమయం దక్కాలి' అని సభను కోరారు. అప్పట్లో లోక్‌సభలో మొత్తం 489 స్థానాలు ఉండగా, అందులో కాంగ్రెస్ పార్టీకి 364 సీట్లు ఉండేవి. ఆనాడు కనీసం గుర్తించబడిన ప్రతిపక్ష నాయకుడు కూడా లేరు. కానీ నాటి ప్రధాని నెహ్రూ పార్లమెంటరీ సంప్రదాయాలను పాటించే, ప్రజాస్వామ్య దృక్పథం ఉండేది. నెహ్రూ స్వయంగా సభలో కూర్చొని, ప్రసంగిస్తూ, ఇతరులు చెప్పేది వింటూ, అందరినీ కలుపుకునిపోతూ నిర్మించిన ఆ పార్లమెంట్, నేడు తన అసలు స్వరూపాన్ని కోల్పోయి, వెలవెలబోతోంది."– జైరాం రమేశ్, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, ఎక్స్ పోస్ట్ఇంతకీ ఏం జరిగిందిగత గురువారం రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై లోక్? సభలో చర్చ ప్రారంభించారు. అయితే దీనిపై సమాధానం ఇచ్చేందుకు రావద్దని ప్రధాని మోదీని తాను కోరానని లోక్?సభ స్పీకర్? ఓం బిర్లా అన్నారు. ఎందుకంటే,దాడి చేస్తారనడం పచ్చి అబద్ధం. ప్రధాని స్పీకర్ వెనుక దాక్కుంటున్నారని' విమర్శించారు. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ మహిళా ఎంపీలు ఆయనకు లేఖ రాశారు. ఈ లేఖలో ప్రియాంక గాంధీ, జ్యోతిమణి, ఆర్ సుధా, వర్షా గైక్వాడ్, జ్యోత్స్న మహంత్ తదితరులు సంతకాలు చేశారు. ప్రస్తుతం లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం జరుగుతోందని, త్వరలోనే లోక్‌సభలో దీనిపై నోటీసు ఇవ్వనున్నారని సమచారం.

# కాంగ్రెస్ నేతలపై సీఎం హిమంత బిశ్వ శర్మ రూ.500 కోట్ల దావా



**అసోం :** అసోం కాంగ్రెస్ చీఫ్ గౌరవ్ గొగొయ్ సహా ఇతర నేతలపై రూ. 500 కోట్లు పరువు నష్టం దావా వేశారు ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ. కాంగ్రెస్ నాయకులు చేసిన ఆరోపణలు దురుద్దేశంతో కూడినవని విమర్శించారు. ఈ మేరకు కాంగ్రెస్ సీనియర్ నేతలు జితేంద్ర సింగ్, భూపేశ్ బఘేల్, గౌరవ్ గొగొయ్‌పై పరువు నష్టం దావా వేసినట్లు ఎక్స్ వేదికగా వెల్లడించారు. "మీడియా సమావేశంలో నాపై తప్పుడు, దురుద్దేశపూరిత పరువు నష్టం కలిగించే ఆరోపణలు చేసినం దుకు కాంగ్రెస్ నాయకులు జితేంద్ర సింగ్, భూపేశ్ బఘేల్, గౌరవ్ గొగోయ్‌లపై రూ. 500 కోట్ల నష్టపరిహారం కోరుతూ నేను పరువు నష్టం కేసు దాఖలు చేశాను" అని శర్మ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.ఫిబ్రవరి 4న గువాహటిలో జరిగిన సంయుక్త విలేకరుల సమావేశంలో ప్రసంగించిన అసోం కాంగ్రెస్ అధ్యక్షుడు గొగొయ్ సహా కాంగ్రెస్ నేతలు సీఎం హిమంతపై తీవ్ర ఆరోపణలు చేశారు. పార్టీ చేపట్టిన దర్యాప్తులో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 4వేల ఎకరాల భూమిని ముఖ్యమంత్రి, ఆయన కుటుంబం ఆక్రమించుకున్నారని వెల్లడైందని విమర్శించారు. ఈ కాంగ్రెస్ నాయకులు సంయుక్తంగా కలిసి అనే వెబ్‌సైట్‌ను ప్రారంభించారు.ఈ క్రమంలోనే మీడియాను ఉద్దేశించి మాట్లాడుతూ, వెబ్‌సైట్‌లో ముఖ్యమంత్రి ఆస్తులు, భూమి ఆస్తులు, ఆర్థిక ప్రయోజనాలకు సంబంధించిన సమాచారం ఉందన్నారు. బహిరంగంగా అందుబాటులో ఉన్న రికార్డులు, ఎన్నికల అఫిడవిట్లు, పత్రాల ఆధారంగానే పోర్టల్‌లో పెట్టామని పేర్కొన్నారు. అనేక సంవత్సరాలుగా సీఎం హిమంత బిశ్వ శర్మ ఆస్తుల ప్రకటనల్లో తీవ్రమైన అసమానతలు ఉన్నాయని ఛత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి భూపేష్? బఘేల్ ఆరోపించారు. ఇవి పారదర్శకత, జవాబుదారీతనం గురించి ప్రశ్నలను లేవనెత్తాయని విమర్శించారు. వాస్తవాలను ప్రజల ముందు ఉంచడానికి ఈ వెబ్‌సైట్ ప్రారంభించామని తెలిపారు.'గాంధీ కుటుంబ బానిసలు చేసే దష్ప్రచారానికి భయపడను'అటు కాంగ్రెస్ నేతల ఆరోపణలపై ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ తీవ్రంగా స్పందించారు. కాంగ్రెస్ నేతలపై చట్ట ప్రకారం పరువు నష్టం దావా వేస్తానని ఆరోజే ప్రకటించారు.

# బాబ్రీ పునర్నిర్మాణం అసాధ్యం: యోగి ఆదిత్యనాథ్




**బారాబంకి:** అయోధ్యలో బాబ్రీ మసీదు పునర్నిర్మాణం అసాధ్యమని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ (స్పష్టం చేశారు. బారాబంకిలోని శ్రీరామ్ జానకి ఆలయంలో మంగళవారంనాడు జరిగిన 10వ శ్రీ హనుమాన్ విరాట్ మహాయజ్ఞం, శ్రీ రామార్చా పూజా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొందరు అవకాశవాదులు ఉంటారని, వారికి కష్టాలు వచ్చినప్పుడే రాముడు గుర్తుకు వస్తాడని, ఇతర సమయాల్లో తలవను కూడా తలవరని అన్నారు. అందువల్లే రాముడు కూడా వాళ్లను మరిచిపోతాడని చెప్పారు. 'రాముని భక్తులపై బుల్లెట్లు కురిపించి, రాముడి సేవకు అవాంతరాలు కల్పించే రామద్రోహులకు ఇక్కడ చోటులేదు. బాబ్రీ మసీదును పునర్నిర్మిస్తామని కలలు కంటున్న వారికి ఒకటే చెప్పదలచుకున్నారు. అలాంటి తీర్పుదినం (ఖయామత్) ఎప్పటికీ రాదు' అని స్పష్టం చేశారు.'ఖయామత్ రోజు ఒకటి వస్తుందంటూ ఎదురుచూపులు చూస్తూ జీవితం గడిపేయవద్దు. హిందూస్థాన్‌లో కలిసి జీవించడం నేర్చుకోవాలి. ఈ ధరత్రి చట్టాలను గౌరవించాలి. మీరు చట్టాన్ని గౌరవించి, ఆ ప్రకారం నడుచుకుంటే లబ్ధి పొందుతారు. లేదంటే మార్గం చాలా స్పష్టంగా ఉంది. చట్టాన్ని ధిక్కరించి ముందుకు వెళ్లే వాళ్లు నరకానికే వెళ్తారు. చట్టాన్ని ధిక్కరించగలమని ఎవరైనా అనుకున్నా, స్వర్గానికి వెళ్తామని అనుకున్నా వారి కలలు ఎప్పటికీ కల్లలుగానే మిగిలిపోతాయి' అని యోగి పేర్కొన్నారు.

# పార్లమెంట్‌లో ప్రతిపక్షాల తీరుచూసి దేశం సిగ్గుపడుతోంది



**న్యూఢిల్లీ:** ప్రతిపక్ష పార్టీలు హద్దులు దాటి ప్రవర్తిస్తున్నాయని, పార్లమెంట్ లో జరుగుతున్న పరిణామాలను చూసి దేశం సిగ్గుపడుతోందని బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ తీవ్రస్థాయిలో విమర్శించారు. మంగళవారం పార్లమెంట్ వెలుపల మీడియాతో మాట్లాడిన ఆమె విపక్షాల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. (సోమవారం) లోక్‌సభ లో రాహుల్ గాంధీ . ఆర్మీ మాజీ చీఫ్ నరవణే ప్రచురితం కాని పుస్తకంలోని అంశాలను చట్టవిరుద్ధంగా ప్రస్తావించారని కంగనా ఆరోపించారు.'రాహుల్ గాంధీ నిన్న ఒక అనధికారిక, చట్టవిరుద్ధమైన పుస్తకాన్ని సభకు తీసుకొచ్చి మొత్తం న్యాయవ్యవస్థను అవమానించారు. ఇది పూర్తిగా చట్టవిరుద్ధమని పుస్తక ప్రచురణ సంస్థ పెంగ్విన్ కూడా స్పష్టంచేసింది' అని కంగనా అన్నారు. ఈ పరిణామాలతో ప్రతిపక్ష పార్టీ సభ్యులు కూడా ఇబ్బంది పడుతున్నారని ఆమె వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీని లక్ష్యంగా చేసుకుని విపక్షాలు కుట్ర చేస్తున్నాయని కంగనా ఆరోపించారు.'ప్రతిపక్ష ఎంపీలు సభలో కాగితాలు చించి స్పీకర్‌పై విసరడం, టేబుళ్లపైకి ఎక్కడం లాంటివి చేస్తున్నారు. ఇలాంటి వాళ్లు ప్రధాని మోదీ చేతిలో నుంచి కాగితాలు లాక్కోరని, ఆయనపై దాడి చేయరని గ్యారెంటీ ఏంటి..? ప్రధాని సభకు రావాలంటే మాకు దీనిపై హామీ కావాలి' అని ఆమె డిమాండ్ చేశారు. మహిళా ఎంపీలను అడ్డుపెట్టుకుని ఇలాంటి చర్యలకు పాల్పడితే పార్లమెంట్ గౌరవం ఏమవుతుందని ప్రశ్నించారు.కేంద్ర బడ్జెట్‌పై చర్చ జరగనీయకుండా విపక్షాలు సభలో గందరగోళం సృష్టించడంతో లోక్‌సభ మంగళవారం కూడా వాయిదా పడింది. 'మాకు న్యాయం కావాలి' అంటూ కాంగ్రెస్ ఎంపీలు నినాదాలు చేయగా, బడ్జెట్‌పై చర్చకు సహకరించాలని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు వారిని కోరారు.

# మణిపుర్‌లో మళ్లీ చెలరేగిన హింస



**ఇంఫాల్:** మణిపుర్‌లోని ఉఖ్రుల్ జిల్లాలో మంగళవారం ఉదయం మళ్లీ హింసాకాండ చెలరేగింది. గత శనివారం రాత్రి టాంగ్‌ఖుల్ నాగ కమ్యూనిటీకి చెందిన ఒక వ్యక్తిపై కొందరు దాడి చేశారనే ఆరోపణలతో మొదలైన వివాదం క్రమంగా పెద్దఎత్తున హింసకు దారి తీసింది. వందలాది మంది టాంగ్‌ఖుల్ గ్రామస్థులు, ముఖ్యంగా మహిళలు, పిల్లలు, వృద్ధులు ఇళ్లు వదిలి కాంగ్పోక్పి, ఉఖ్రుల్ జిల్లాలోని సురక్షిత ప్రాంతాలకు.. రెండ్రోజులుగా తరలిపోతున్నారు. ఈ క్రమంలో ఉఖ్రుల్ జిల్లాలో తాజాగా హింస చెలరేగింది. నాగాలు వదలివెళ్లిన ఇళ్లకు కొందరు నిప్పు పెట్టారని, కాల్పులు చోటుచేసుకున్నాయని పోలీసులు తెలిపారు.ఖ్రుల్, కాంజోంగ్ జిల్లాల్లో కుకీల కదలికలపై రెండు నాగా సంస్థలు ఆంక్షలు విధించిన నేపథ్యంలో లిటాన్ సారేఖాంగ్‌లో కాల్పులు, ఇళ్లకు నిప్పుపెట్టడం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. కొందరు సాయుధులు.. నాగాలు విడిచివెళ్లిన ఇళ్లకు నిప్పుపెట్టి, కాల్పులు జరిపారని, పరిస్థితి ఉద్రిక్తంగానే ఉందని ఓ పోలీస్ అధికారి ఒకరు తెలిపారు. పరిస్థితి అదుపులోకి తెచ్చేందుకు అదనపు సాయుధ బలగాలను ఆ ప్రాంతంలో మోహరించినట్టు చెప్పారు.కాగా, ముందు జాగ్రత్త చర్యగా ఉఖ్రుల్ జిల్లా రెవెన్యూ పరిధిలో బ్రాడ్‌బ్యాండ్, వీపీఎన్, వీసాట్ సహా ఇంటర్నెట్ సర్వీసులను 5 రోజుల పాటు మణిపుర్ ప్రభుత్వం నిలిపివేసింది. సాయుధుల హింసాకాండలో ఇప్పటివరకూ మొత్తం 21 ఇళ్లు దగ్ధమైనట్టు మంత్రి గోవిందాస్ కొంతౌజం తెలిపారు. పరిస్థితి ఉద్రిక్తంగానే ఉందని, శాంతియుత పరిస్థితులు నెలకొల్పేందుకు అదనపు బలగాలను పంపామన్నారు.

# ఆ టారిఫ్స్ డబ్బును భారత్‌కు తిరిగి చెల్లించనున్న అమెరికా!

**అమెరికా :** ఇటీవలే భారత్, అమెరికా దేశాలు మధ్యంతర వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. అంతకుముందు, ఫిబ్రవరి 6న భారత్‌పై సుంకాలను తగ్గిస్తున్నామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదేశాలు జారీ చేశారు. అయితే, ఈ ఆదేశాలు పూర్తి స్థాయిలో అమల్లోకి వచ్చే లోపు భారత్ నుంచి యూఎస్ కస్టమ్స్ శాఖ తీసుకున్న సుంకాల డబ్బును అమెరికా రీఫండ్ చేసే యోచనలో ఉన్నట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయిభారత్‌పై సుంకాలను తగ్గిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఫిబ్రవరి 6 కార్యనిర్వాహక ఆదేశాలు జారీ చేశారు. అమెరికా కాలమానం ప్రకారం, ఫిబ్రవరి 7 నుంచి ఈ ఆదేశాలు అమల్లోకి వస్తాయని ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు కొత్త సుంకాలు పూర్తిస్థాయిలో అమల్లోకి వచ్చేందుకు కొంత సమయం పట్టింది. ఈలోపు అక్కడి అధికారులు భారత్ నుంచి వచ్చే దిగుమతులపై అధిక సుంకాలను విధించారు. ఇలా పుచ్చుకున్న మొత్తాల్లో కొంత మేరకు భారత్‌కు తిరిగివ్వాలని అమెరికా యంత్రాంగం యోచిస్తోంది. అయితే, అధ్యక్షుడు ట్రంప్ ఉత్తర్వులు రాకమునుపు విధించిన సుంకాలపై మాత్రం ఎలాంటి రీఫండ్‌లు ఉండవని సంబంధిత వర్గాలు స్పష్టం చేశాయి.మధ్యంతర ఒప్పందంలో భాగంగా భారత్‌పై విధించిన ప్రతీకార సుంకాన్ని 25 శాతం నుంచి 18 శాతానికి తగ్గిస్తున్నట్టు కూడా అమెరికా పేర్కొంది. ఇక రీఫండ్స్‌పై మరింత స్పష్టతనిచ్చేలా అమెరికా కస్టమ్స్ శాఖ మరికొన్ని రోజుల్లో సవివరమైన మార్గదర్శకాలను జారీ చేసే అవకాశం ఉంది.

మల్కాజిగిరి
Volume : 1
Issue No : 1
బుధవారం,
ఫిబ్రవరి 11, 2026
నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY


# రోహిత్, కోహ్లీకి షాక్- గ్రేడ్ Bలోకి చేర్చిన బీసీసీఐ



భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) వార్షిక సెంట్రల్ కాంట్రాక్టుల జాబితాను సోమవారం విడుదల చేసింది. ఈసారి కీలక మార్పులతో కాంట్రాక్టులను ప్రకటించగా, ఇప్పటివరకు ఉన్న అత్యున్నత ఏ ప్లస్ (ఖాం) గ్రేడ్‌ను పూర్తిగా రద్దు చేసింది. దీంతో సీనియర్ స్టార్ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ గ్రేడ్–బీకి మారడం షాకింగ్?గా మారిందిఏ ప్లస్ గ్రేడ్ తొలగింపుతో!మొత్తం 30 మంది పురుష క్రికెటర్లు, 21 మంది మహిళా ఆటగాళ్లకు కాంట్రాక్టులు ఇవ్వగా, పురుషుల విభాగంలో గ్రేడ్–ఏ, గ్రేడ్–బీ, గ్రేడ్–సీగా మూడు కేటగిరీల్లో విభజించారు. గతంలో ఏ ప్లస్ కేటగిరీకి ఏడాదికి రూ.7 కోట్ల రిటైనర్ ఫీజు ఉండేది. అయితే ఇప్పుడు ఆ గ్రేడ్‌ను తొలగించడంతో టాప్ స్థాయి ఆటగాళ్లు గ్రేడ్–ఏలోనే కొనసాగాల్సి వస్తోంది.గ్రేడ్?– ఏలో ముగ్గురేగ్రేడ్– ఏలో టెస్ట్, వన్డే, టీ20లలో స్థిరంగా ఆడుతున్న ముగ్గురు ఆటగాళ్లకు మాత్రమే చోటు కల్పించారు. టీమ్ ఇండియా రెండు ఫార్మాట్ల కెప్టెన్ శుభ్‌మన్ గిల్, స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా, ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా ఆ జాబితాలో ఉన్నారు. మూడు ఫార్మాట్లలో కూడా ఆట తీరు, జట్టులో కీలక పాత్ర అనే ప్రమాణాలతో వీరిని ఎంపిక చేసినట్లు బీసీసీఐ వర్గాలు తెలిపాయి.రోకోకు బీసీసీఐ షాక్?ఇక గ్రేడ్–బీ జాబితాలో టీమ్?ఇండియా మాజీ కెప్టెన్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ పేర్లు ఉండడం అభిమానుల్లో చర్చనీయాంశమైంది. వీరిద్దరూ టెస్టులు, టీ20లకు రిటైర్మెంట్? ప్రకటించడంతో ఒకే ఫార్మాట్ ఆటగాళ్లుగా మిగిలారు. బీసీసీఐ నిబంధనల ప్రకారం మూడు ఫార్మాట్లలో ఆడే వారికే అత్యున్నత గ్రేడ్ లభిస్తుంది. అందుకే వీరిని గ్రేడ్–బీలో చేర్చినట్లు తెలుస్తోంది. దీంతో అది షాక్ వంటిదే!రోహిత్?, కోహ్లీతోపాటు!వారిద్దరితోపాటు వాషింగ్టన్ సుందర్, కేఎల్ రాహుల్, మహ్మద్ సిరాజ్, హార్దిక్ పాండ్య, రిషభ్ పంత్, కుల్దీప్ యాదవ్, యశస్వి జైశ్వాల్, సూర్యకుమార్ యాదవ్, శ్రేయస్ అయ్యర్ తదితరులు గ్రేడ్–బీలో చోటు దక్కించుకున్నారు. జట్టులో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, అన్ని ఫార్మాట్లలో ఆడడం లేని కారణంగా వీరికి ఈ కేటగిరీ ఇచ్చారు.

# పీఎఫ్ ఖాతాదారులకు అలర్ట్.. ఉచితంగా రూ.7 లక్షల బీమా రూపాయి కూడా ప్రీమియం లేదు




ఈపీఎఫ్ అకౌంట్ ఉన్న ఉద్యోగులందరికీ కేంద్ర ప్రభుత్వం అనేక అనేక బెనిఫిట్స్ అందిస్తోంది. పీఎఫ్ అకౌంట్‌లోని డబ్బులపై ప్రతీ ఏటా వార్షిక వడ్డీతో పాటు పెన్షన్ పథకం ద్వారా 60 ఏళ్ల రిటైర్మెంట్ పీరియడ్ తర్వాత నెలనెలా పెన్షన్ అందిస్తోంది. ప్రస్తుతం మినిమం పెన్షన్ పరిమితి రూ.వెయ్యిగా ఉండగా.. దీనిని రూ.5 వేలకు పెంచాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి. రానున్న రోజుల్లో దీనిని పెంచే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇక పీఎఫ్ ఖాతాదారులకు కేంద్ర మరోక సదుపాయం కూడా కల్పిస్తోంది. అదే రూ.7 లక్షల వరకు జీవిత బీమా. ఎంప్లాయిస్ డిపాజిట్–లింక్డ్ ఇన్సూరెన్స్ పథకం(జుణూ×) కింద ఈ సౌకర్యం అందుబాటులో ఉంది.రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేదుఈ జీవిత బీమా ప్రయోజనం పొందేందుకు పీఎఫ్ ఖాతాదారుడు రూపాయి కూడా ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదు. మీకు పీఎఫ్ ఖాతా ఓపెన్ చేయగానే స్వచ్ఛంధంగా ఈ పథకం వర్తిస్తుంది. ఇందుకోసం మీరు ప్రత్యేకంగా ఎలాంటి దరఖాస్తు ఫారం నింపాల్సిన అవసరం లేదు. మీరు చెల్లించాల్సిన ప్రీమియం మీ కంపెనీ లేదా యజమాని చెల్లించాల్సి ఉంటుంది. ఈ పథకం వల్ల మీరు సర్వీస్ కాలంలో ఉన్నప్పుడు ఏమైనా జరిగితే కుటుంబానికి రూ.7 లక్షల వరకు ఆర్థిక సాయం అందిస్తారు.లా లెక్కిస్తారంటే..బీమా సొమ్మును ఎలా నిర్ణయిస్తారనేది ఇప్పుడు చూద్దాం. ఉద్యోగి జీతంపై బీమా ఎంత ఇవ్వాలనేది ఆధారపడి ఉంటుంది. గత 12 నెలల ఉద్యోగి బేసిక్ శాలరీ, డియర్‌నెస్ అలవెన్స్ ఆధారంగా లెక్కిస్తారు. బీమా కవర్ మొత్తం సగటు జీతం కంటే 35 రెట్లు ఎక్కువగా అందిస్తారు. ఈ మొత్తానికి రూ.1.75 లక్షల బోనస్ జోడిస్తారు. ప్రస్తుతం గరిష్ట వేతన పరిమితి రూ.15 వేలుగా ఉంది. రూ.15,000ను 35తో గుణిస్తే రూ.5.25 లక్షలు వస్తాయి. రూ.1.75 లక్షల బోనస్‌ను జోడిస్తే మొత్తం రూ.7 లక్షలకు చేరుకుంటుందన్నమాట.క్లెయిమ్ ఎలా చేసుకోవాలి..?పీఎఫ్ అకౌంట్ ఉన్న వ్యక్తి ఉద్యోగం చేసే సమయంలో మరణిస్తే నామినీ లేదా చట్టపరమైన వారసుడు క్లెయిమ్ చేసుకోవచ్చు. జుణూ× ఫారం 5 ×ఖీని పూర్తి చేసి జూఖీూ ??ప్రాంతీయ కార్యాలయంలో సమర్పించాలి. ఇక డెట్ సర్టిఫికేట్, ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా వివరాలు, పుట్టిన తేదీ రుజువు వంటి పత్రాలను ఇవ్వాల్సి ఉంటుంది. దీంతో అధికారులు పరిశీలించి డబ్బులు అకౌంట్లో జమ చేస్తారు. నామినీకి ఈ డబ్బుపై మొదట హక్కు ఉంటుంది. నామినీ లేకపోతే జీవిత భాగస్వామికి పొందవచ్చు. ఇక 25 సంవత్సరాల వరకు వయస్సు ఉన్న కుమారులు లేదా పెళ్లికాని కుమార్తెలు కూడా దీనిని క్లెయిమ్ చేసుకోవచ్చు.

# ఓ ఇన్నింగ్స్‌లో ఊచకోత మరో ఇన్నింగ్స్‌లో జీరో భయపెడుతోన్న యంగ్ సెన్సేషన్ ఫాం




గత 6 ఇన్నింగ్స్‌లలో అభిషేక్ శర్మ రెండు అద్భుతమైన అర్ధ సెంచరీలు సాధించాడు. కానీ, ఇదే 6 ఇన్నింగ్స్ ల్లో జీరో బాధితుడిగా మారడం టీమిండియాకు ఆందోళన కలిగిస్తోంది. ఈ యంగ్ గన్ అస్థిరమైన ఫాంతో టీమిండియా హెడ్ కోచ్ కూడా అసహనంగానే కనిపిస్తున్నాడు.అభిషేక్ శర్మ టీ20 క్రికెట్‌లో ప్రమాదకరమైన బ్యాట్స్‌మెన్‌లలో ఒకడిగా పేరుగాంచిన సంగతి తెలిసిందే. ఈ యువ బ్యాటర్ ఇప్పటికే తన తుఫాన్ బ్యాటింగ్‌తో సంచలనం సృష్టించాడు. బరిలోకి దిగితే రికార్డుల వర్షం కురిపిస్తున్న సంగతి తెలిసిందే.అభిషేక్ శర్మ టీ20 క్రికెట్‌లో ప్రమాదకరమైన బ్యాట్స్‌మెన్‌లలో ఒకడిగా పేరుగాంచిన సంగతి తెలిసిందే. ఈ యువ బ్యాటర్ ఇప్పటికే తన తుఫాన్ బ్యాటింగ్‌తో సంచలనం సృష్టించాడు. బరిలోకి దిగితే రికార్డుల వర్షం కురిపిస్తున్న సంగతి తెలిసిందే.అయితే, అభిషేక్ శర్మ ప్రస్తుతం స్థిరమైన ప్రదర్శనలు ఇవ్వడానికి ఇబ్బంది పడుతుడు. గత 6 ఇన్నింగ్స్‌లలో దారుణంగా విఫలమవుతున్నాడు. ఈ 6 ఇన్నింగ్స్‌లలో అతను 3సార్లు జీరోకే ఔట్ కావడం గమనార్హం. అయితే అతను ఫామ్‌లో లేదని అర్థమవుతోంది.అయితే, అభిషేక్ శర్మ ప్రస్తుతం స్థిరమైన ప్రదర్శనలు ఇవ్వడానికి ఇబ్బంది పడుతుడు. గత 6 ఇన్నింగ్స్‌లలో దారుణంగా విఫలమవుతున్నాడు. ఈ 6 ఇన్నింగ్స్‌లలో అతను 3సార్లు జీరోకే ఔట్ కావడం గమనార్హం. అయితే అతను ఫామ్‌లో లేదని అర్థమవుతోంది.ఎందుకంటే, నాగ్‌పూర్‌లో న్యూజిలాండ్‌తో జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో అభిషేక్ శర్మ కేవలం 35 బంతుల్లో 84 పరుగులు చేశాడు. కానీ, రాయ్‌పూర్‌లో జరిగిన రెండో మ్యాచ్‌లో సున్నాకి వికెట్ సమర్పించుకున్నాడ౦.ఎందుకంటే, నాగ్‌పూర్‌లో న్యూజిలాండ్‌తో జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో అభిషేక్ శర్మ కేవలం 35 బంతుల్లో 84 పరుగులు చేశాడు. కానీ, రాయ్‌పూర్‌లో జరిగిన న్యూజిలాండ్‌తో గౌహతిలో జరిగిన మూడో మ్యాచ్‌లో అభిషేక్ శర్మ కేవలం 20 బంతుల్లో 68 పరుగులు చేశాడు. అయితే, విశాఖపట్నంలో జరిగిన నాల్గవ మ్యాచ్‌లో డకౌట్‌గా నిరాశపరిచాడు.న్యూజిలాండ్‌తో గౌహతిలో జరిగిన మూడో మ్యాచ్‌లో అభిషేక్ శర్మ కేవలం 20 బంతుల్లో 68 పరుగులు చేశాడు. అయితే, విశాఖపట్నంలో జరిగిన నాల్గవ మ్యాచ్‌లో డకౌట్‌గా నిరాశపరిచాడు.ఆ తర్వాత, తిరువనంతపురంలో న్యూజిలాండ్‌తో జరిగిన చివరి టీ20 మ్యాచ్‌లో అతను 16 బంతుల్లో 30 పరుగులు చేశాడు. టీ20 ప్రపంచ కప్‌లో మొదటి మ్యాచ్‌లో ఖూూతో జరిగిన మ్యాచ్‌లో అతను సున్నాకి అవుట్ అయ్యాడు. అంటే, ఒక ఇన్నింగ్స్‌లో అద్భుతంగా బ్యాటింగ్ చేస్తున్న అభిషేక్ శర్మ మరో ఇన్నింగ్స్‌లో సున్నాకి వికెట్ సమర్పించుకున్నాడు. దీనికి నిదర్శనం గత 6 మ్యాచ్‌ల్లో 3సార్లు డకౌట్‌గా వెనుదిరిగాడు. అంటే అద్భుత ఫామ్‌లో ఉన్నప్పటికీ, అభిషేక్ శర్మ జీరో బాధితుడిగా మారడం గమనార్హం. ఇది టీమిండియాకు ఆందోళన కలిగిస్తుంది.ఆ తర్వాత, తిరువనంతపురంలో న్యూజిలాండ్‌తో జరిగిన చివరి టీ20 మ్యాచ్‌లో అతను 16 బంతుల్లో 30 పరుగులు చేశాడు. టీ20 ప్రపంచ కప్‌లో మొదటి మ్యాచ్‌లో ఖూూతో జరిగిన మ్యాచ్‌లో అతను సున్నాకి అవుట్ అయ్యాడు. అంటే, ఒక ఇన్నింగ్స్‌లో అద్భుతంగా బ్యాటింగ్ చేస్తున్న అభిషేక్ శర్మ మరో ఇన్నింగ్స్‌లో సున్నాకి వికెట్ సమర్పించుకున్నాడు. దీనికి నిదర్శనం గత 6 మ్యాచ్‌ల్లో 3సార్లు డకౌట్‌గా వెనుదిరిగాడు. అంటే అద్భుత ఫామ్‌లో ఉన్నప్పటికీ, అభిషేక్ శర్మ జీరో బాధితుడిగా మారడం గమనార్హం. ఇది టీమిండియాకు ఆందోళన కలిగిస్తుంది.

# కేవలం రూ.2000 లక్షల రాబడి పొందవచ్చా తక్కువ ఆదాయం ఉన్నవారికి బెస్ట్ ప్లాన్




గత కొన్ని సంవత్సరాలుగా మ్యూచువల్ ఫండ్లలో చాలా మంది పెట్టుబడి పెడుతున్నారు. వీటిపై సామాన్య ప్రజల్లో కూడా అవగాహన పెరిగింది. ప్రతి నెలా తక్కువ పెట్టుబడితో పెద్ద మొత్తాన్ని పొందాలనుకునే వారికి మ్యూచువల్ ఫండ్స్ మంచి ఆప్షన్. అయితే నెలకు కేవలం రూ.2,000తో మీరు 10 సంవత్సరాలలో ఎంత మొత్తాన్ని పొందుతారో ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం..స్టాక్ మార్కెట్ లేదా మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టడానికి పెద్ద మొత్తంలో డబ్బు అవసరమని ప్రజలు తరచుగా అనుకుంటారు, కానీ అది నిజం కాదు. సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (ూ×ూ) ద్వారా మీరు చాలా తక్కువ మొత్తంతో ప్రారంభించవచ్చు. మీరు నెలకు రూ.2,000 ూ×ూ ప్రారంభించి తదుపరి 10 సంవత్సరాలు దానిని కొనసాగించారని అనుకుందాం. మీ పెట్టుబడి సగటున 12 శాతం వార్షిక రాబడిని సంపాదిస్తే, 10 సంవత్సరాల తర్వాత మీకు సుమారు రూ.4,65,000 కార్పస్ ఉంటుంది. ఈ 10 సంవత్సరాలలో మీ పెట్టుబడి రూ.240,000 మాత్రమే, కానీ వడ్డీ రూపంలో రూ.225,000 రాబడి పొందవచ్చువీటిలో రిస్క్ తక్కువపెట్టుబడి విషయానికి వస్తే రిస్క్ ఒక ప్రధాన అంశం. మ్యూచువల్ ఫండ్లలో మూడు ప్రధాన రకాలు ఉన్నాయి. ఈక్విటీ ఫండ్లు, హైబ్రిడ్ ఫండ్లు, డెట్ మ్యూచువల్ ఫండ్లు. మీరు డైరెక్ట్ ఈక్విటీ మార్కెట్ రిస్క్‌ను నివారించాలనుకునే పెట్టుబడిదారు అయితే డెట్ మ్యూచువల్ ఫండ్లు మంచి ఎంపిక కావచ్చు. డెట్ మ్యూచువల్ ఫండ్స్ కింద ఫండ్ హౌస్‌లు మీ డబ్బును స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడి పెట్టడానికి బదులుగా ప్రభుత్వ సెక్యూరిటీలు, కార్పొరేట్ బాండ్లు, వాణిజ్య పత్రాల వంటి సురక్షిత స్వర్గధామాలలో పెట్టుబడి పెడతాయి. ఇది తప్పనిసరిగా డబ్బును అప్పుగా ఇవ్వడం లాంటిది. మీరు డెట్ ఫండ్‌లో పెట్టుబడి పెట్టినప్పుడు, మీరు ప్రభుత్వానికి లేదా కంపెనీలకు డబ్బును అప్పుగా ఇస్తున్నారు. ప్రతిగా ఆ బాండ్ లేదా సెక్యూరిటీ పరిపక్వత చెందినప్పుడు, మీరు మీ అసలును వడ్డీతో పాటు తిరిగి పొందుతారు. అందుకే ఇది ఈక్విటీ, హైబ్రిడ్ ఫండ్ల కంటే సురక్షితమైనవి.

# ఎవడు సామీ నువ్వు.! ఏకంగా 19 ఏళ్ల యూవీ రికార్డు బద్దలు కొట్టేశాడు




స్కాటిష్ క్రికెటర్ మైఖేల్ లీస్క్ 2026 ఐసీసీ టీ20 ప్రపంచ కప్‌లో చరిత్ర సృష్టించాడు. ఇటలీతో జరిగిన మ్యాచ్‌లో ఈ ఘనత సాధించాడు. ఈ మ్యాచ్‌లో స్కాట్లాండ్ 73 పరుగుల తేడాతో విజయం సాధించింది. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో వెస్టిండీస్ చేతిలో ఓడిపోయిన స్కాట్లాండ్.. టోర్నమెంట్‌లో తొలి విజయం నమోదు చేసింది.చరిత్ర సృష్టించిన లీస్క్..లీస్క్ ఆల్ రౌండ్ ఆటతో ఆకట్టుకున్నాడు. టీ20 ప్రపంచ కప్‌లో తన జట్టు తొలిసారిగా 200 పరుగుల స్కోరును చేరుకోవడంలో సహాయపడ్డాడు. ఈ బ్యాట్స్‌మన్ 5 బంతుల్లో 22 పరుగులు చేశాడు. 2 ఫోర్లు, 2 సిక్సర్లు బాదాడు. అతను 440 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేశాడు. అతను 4 వికెట్లు కూడా పడగొట్టాడు. కేవలం 17 పరుగులు మాత్రమే ఇచ్చాడు.31 ఫోర్లు, 6 సిక్సర్లతో అద్భుతం... ఆ ఒక్క పరుగుతో చెత్త రికార్డతద్వారా లీస్క్ టీ20 ప్రపంచ కప్‌లో అత్యంత వేగవంతమైన ఇన్నింగ్స్ ఆడాడు. అది కూడా అద్భుతమైన స్ట్రైక్ రేట్‌తో దంచి కొట్టాడు. గతంలో, ఈ రికార్డు వెస్టిండీస్‌కు చెందిన డ్వేన్ స్మిత్ పేరిట ఉంది. అతను 2007లో బంగ్లాదేశ్‌పై 7 బంతుల్లో 29 పరుగులు చేశాడు. ఇంకా, భారత క్రికెటర్ యువరాజ్ సింగ్ ఇంగ్లాండ్‌పై 12 బంతుల్లో అర్ధ సెంచరీ కొట్టాడు. ఈ టీమిండియా బ్యాట్స్‌మన్ ఒక ఓవర్‌లో 6 సిక్సర్లు బాదిన సంగతి తెలిసిందే. యువరాజ్ ఇప్పుడు మూడో స్థానానికి చేరుకున్నాడు.తద్వారా లీస్క్ ఒక అసోసియేట్ దేశం నుంచి నాలుగు వికెట్లు తీసి 20 పరుగులు చేసిన మొదటి ఆటగాడిగా నిలిచాడు. లీస్క్ తన కెరీర్‌లో ఐదవసారి టీ20 ప్రపంచ కప్‌లో ఆడుతున్నాడు. గతంలో 2016, 2021, 2022, 2024 ఎడిషన్లలో ఆడాడు. ఇప్పటి వరకు 76 టీ20లు, 91 వన్డేలు ఆడాడు. లీస్క్ 2013లో అరంగేట్రం చేశాడు.ఈ మ్యాచ్ గురించి చెప్పాలంటే, స్కాట్లాండ్ మొదట బ్యాటింగ్ చేసి 4 వికెట్ల నష్టానికి 207 పరుగులు చేసింది. ప్రతిస్పందనగా, ఇటలీ 134 పరుగులకు ఆలౌట్ అయింది. స్కాట్లాండ్ తరపున జార్జ్ మున్సే, మైఖేల్ జోన్స్ వరుసగా 84, 37 పరుగులు అందించారు.

# బంగారం ధరలు మరింత చౌకగా మారతాయా



బంగారం ధరలు మళ్లీ పంజుకున్నాయి. గత కొద్దికాలంగా కొనసాగుతున్న తగ్గుదలకు బ్రేక్ పడింది. డాలర్ బలహీనడపటం, ప్రపంచ ఉద్రిక్తతలు, యూఎస్ ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ వడ్డీ రేట్లలో కోత విధించనుందనే వార్తల నడుమ జనవరి 9న గోల్డ్ రూ.1.57 లక్షలకు చేరుకోగా.. వెండి రూ.2.61 లక్షలు క్రాస్ చేసింది. గోల్డ్ ధర రూ.1310 పెరగ్గా.. సిల్వర్ రేటు ఒకేసారి రూ.15 వేలు పెరిగింది. పసిడి ధరల్లో భారీగా ఒడిదొడుకులు నమోదవుతున్న ఈ తరుణంలో బంగారం కొనుగోలు చేయవచ్చా..? లేదా మరికొంతకాలం వేచి ఉండాలా..? అనే ఆందోళన చాలామందిలో కలుగుతుంది. దీనిపై మార్కెట్ నిపుణులు ఏమంటున్నారంటే..?సడెన్‌గా ఈ పెరుగుదల ఎందుకు..?సోమవారం పసిడి ధరలు పెరగడానికి ప్రపంచ అంశాలు ప్రభావితం చూపించాయి. ఫిబ్రవరి 4 తర్వాత యూఎస్ డాలర్ కనిష్ట స్థాయికి చేరుకుంది. డాలర్ బలహీనపడినప్పుడు బంగారం, వెండి ధరలు ఇతర కరెన్సీలతో విదేశీ కొనుగోలుదారులకు చౌకగా లభిస్తుంది. దీని వల్ల బంగారానికి డిమాండ్ పెరిగి ధరలు పెరుగుతాయి. అమెరికా–ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఇరాన్ దౌత్యవేత్త అమెరికాతో అణు చర్చలు జరిపినట్లు వార్తలు వచ్చినప్పటికీ.. యురేనియం సుసంపన్నత హక్కును వదలుకునేది లేదని ఇరాన్ స్పష్టం చేసింది. దీంతో గోల్డ్ రేట్లలో మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఇక అమెరికా యూఎస్ ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ వడ్డీ రేట్లను తగ్గించనుందనే అంచనాలు వెలువడుతున్నాయి. డాలర్ బలహీనపడటంతో వడ్డీ రేట్లలో ఒకటి లేదా రెండు శాతం కోత విధించనుందనే సంకేతాలు వినిపిస్తున్నాయి. వడ్డీ రేట్లు తగ్గడం వల్ల బంగారం వంటి వడ్డీ రాని ఆస్తులను కలిగి ఉండటం పెట్టుబడిదారులకు మరింత లాభదాయకంగా ఉంటుంది. దీని వల్ల బులియన్ మార్కెట్ బుల్లిష్ ట్రెండ్‌లో వెళుతుంది.పెట్టుబడులకు ఇది మంచి అవకాశమా..?ప్రస్తుతం అంతర్జాతీయ పరిస్థితుల కారణంగా పసిడి ధరలు కొంతకాలం స్థిరంగా కొనసాగవచ్చని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ఇక వెండికి స్థిరమైన పారిశ్రామిక డిమాండ్, నిర్మాణాత్మక సరఫరా లోటు ధరలు తగ్గకుండా నిరోధిస్తుంది. ఇక ప్రపంచవ్యాప్తంగా కేంద్ర బ్యాంకులు బంగారం ఎక్కువగా కొనుగోలు చేయడం, ద్రవ్య విధానాలను సడలించే సంకేతాలతో బులియన్ మార్కెట్ ట్రెండ్ సానుకూలంగా ఉండవచ్చని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కాగా ప్రస్తుతం మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో ఫిబ్రవరి డెలివరీ పూర్తయ్యే బంగారం ధర 1.31 శాతం పెరిగి 10 గ్రాముల ధర రూ.1.57 లక్షల వద్ద కొనసాగుతోంది. ఇక మార్చి డెలివరీ వెండి ధర 4.81 శాతం పెరిగి రూ.2.61 లక్షల వద్ద కొనసాగుతోంది. సోమవారం వెండి ధరల 6 శాతం పెరిగాయి.



# ఒక్క సినిమా రిలీజ్ కాలేదు అప్పుడే ఆఫర్స్ పట్టేస్తోన్న హీరోయిన్.

ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా సినీరంగంలోకి అడుగుపెట్టి వరుస అవకాశాలు అందుకుంటున్న తారలు చాలా మంది ఉన్నారు. ఇప్పుడు ఓ అమ్మడు సోషల్ మీడియా ద్వారా చాలా ఫేమస్ అయ్యింది. ఇక తన ఇన్ స్టా రీల్స్ ద్వారానే ఏకంగా పాన్ ఇండియా స్టార్ సరసన ఛాన్స్ కొట్టేసింది.

ఇన్ స్టా రీల్స్ ద్వారా పాపులర్ అయ్యింది. దీంతో ఏకంగా పాన్ ఇండియా స్టార్ సరసన ఛాన్స్ కొట్టేసింది. మొదటి సినిమా ఇంకా విడుదల కాలేదు. అప్పుడే వరుస అవకాశాలు అందుకుంటూ టాలీవుడ్ ఇండస్ట్రీలో బిజీ హీరోయిన్ అయ్యింది ఈ ముద్దుగుమ్మ. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. .?

ఇన్ స్టా రీల్స్ ద్వారా పాపులర్ అయ్యింది. దీంతో ఏకంగా పాన్ ఇండియా స్టార్ సరసన ఛాన్స్ కొట్టేసింది. మొదటి సినిమా ఇంకా విడుదల కాలేదు. అప్పుడే వరుస అవకాశాలు అందుకుంటూ టాలీవుడ్ ఇండస్ట్రీలో బిజీ హీరోయిన్ అయ్యింది ఈ ముద్దుగుమ్మ. ఇంతకీ ఆమె ఎవరో ఆమె మరెవరో కాదండి.. హీరోయిన్ ఇమాన్వి. డైరెక్టర్ హను రాఘవపూడి దర్శకత్వంలో ప్రభాస్ నటిస్తున్న ఫౌజీ మూవీ హీరోయిన్. ఈ సినిమాతో తెలుగు తెరకు పరిచయం అయ్యేందుకు ఎదురుచూస్తుంది ఇమాన్వి. కొన్ని రోజులుగా ఈ మూవీ షూటింగ్ జరుగుతుంది. ఆమె మరెవరో కాదండి.. హీరోయిన్ ఇమాన్వి. డైరెక్టర్ హను రాఘవపూడి దర్శకత్వంలో ప్రభాస్ నటిస్తున్న ఫౌజీ మూవీ హీరోయిన్. ఈ సినిమాతో తెలుగు తెరకు పరిచయం అయ్యేందుకు ఎదురుచూస్తుంది ఇమాన్వి. కొన్ని రోజులుగా ఈ మూవీ షూటింగ్ జరుగుతుంది.కథానాయికగా ఇమాన్వికి ఇదే మొదటి సినిమా. అంతకు ముందు ఆమె సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్. నెట్టింట పాపులర్ అయిన ఈ ముద్దుగుమ్మ ఏకంగా ప్రభాస్ జోడిగా సెలక్ట్ చేశారు డైరెక్టర్ హను రాఘవపూడి. తాజాగా ఈ ముద్దుగుమ్మ మరో ఛాన్స్ కొట్టేసిందట. కథానాయికగా ఇమాన్వికి ఇదే మొదటి సినిమా. అంతకు ముందు ఆమె సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్. నెట్టింట పాపులర్ అయిన ఈ ముద్దుగుమ్మ ఏకంగా ప్రభాస్ జోడిగా సెలక్ట్ చేశారు డైరెక్టర్ హను రాఘవపూడి. తాజాగా ఈ ముద్దుగుమ్మ మరో ఛాన్స్ కొట్టేసిందట.పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా డైరెక్టర్ సురేందర్ రెడ్డి ఓ సినిమా చేయనున్నారు. ఈ ఏడాది ఉగాది సందర్భంగా ఈ మూవీని అధికారికంగా ప్రకటించనున్నారు. ఈ సినిమాలో కథానాయికగా ఇమాన్విని ఎంపిక చేసినట్లుగా ప్రచారం జరుగుతుంది. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా డైరెక్టర్ సురేందర్ రెడ్డి ఓ సినిమా చేయనున్నారు. ఈ ఏడాది ఉగాది సందర్భంగా ఈ మూవీని అధికారికంగా ప్రకటించనున్నారు. ఈ సినిమాలో కథానాయికగా ఇమాన్విని ఎంపిక చేసినట్లుగా ప్రచారం జరుగుతుంది.దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన రానున్నట్లు తెలుస్తోంది. ఒక్క సినిమా విడుదల కాకముందే ఆమెకు వరుసగా అవకాశాలు తలుపుతట్టినట్లు తెలుస్తోంది. మరోవైపు ఈ అమ్మడు సోషల్ మీడియాలో బిజీగా ఉన్నట్లు తెలుస్తోంది. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన రానున్నట్లు తెలుస్తోంది. ఒక్క సినిమా విడుదల కాకముందే ఆమెకు వరుసగా అవకాశాలు తలుపుతట్టినట్లు తెలుస్తోంది. మరోవైపు ఈ అమ్మడు సోషల్ మీడియాలో బిజీగా ఉన్నట్లు తెలుస్తోంది.

# అభిమానుల ప్రేమ ఇబ్బంది పెట్టిందన్న యాక్షన్ కింగ్!



వెండితెరపై ఆయన కనిపిస్తే చాలు.. గాలిలో పల్టీలు కొడుతూ శత్రువుల ఎముకలు విరగ్గొట్టాల్సిందే. 'జై హింద్' అంటూ దేశభక్తిని చాటినా, 'ఒకే ఒక్కడు' అంటూ అవినీతిపై యుద్ధం చేసినా అది ఆయనకే చెల్లింది. యాక్షన్ కింగ్ గా కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్న ఆ సీనియర్ హీరో.. ప్రస్తుతం తన కెరీర్ లో ఒక ప్రత్యేకమైన దశలో ఉన్నారు. అయితే ఇటీవల ఒక ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ, అభిమానులు చూపించే అతి మితిమీరిన ప్రేమ ఒక్కోసారి సెలబ్రిటీల ప్రాణాల మీదకు ఎలా వస్తుందో వివరించారు. ముఖ్యంగా మన తెలుగు రాష్ట్రాల్లోని ఒక నగరంలో ఆయనకు ఎదురైన ఆ సంఘటన వింటే ఎవరైనా ఆశ్చర్యపోవాల్సిందే. అంగరక్షకులు ఉన్నా కూడా జనం మధ్య ఆయన ఎలా నలిగిపోయారో చెబుతూనే.. మరోవైపు తన 17 ఏళ్ల కల అయిన ఒక మహా అద్భుత ఆధ్యాత్మిక నిర్మాణం గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు.అభిమానం అంటే భయమేస్తోంది..యాక్షన్ కింగ్ అర్జున్ తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొని తన వ్యక్తిగత, సినీ జీవితానికి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను వెల్లడించారు. నటులకు అభిమానులు ఉండటం గర్వకారణమే అయినా, కొన్నిసార్లు ఆ అభిమానం ఇబ్బందులకు దారితీస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. గతంలో నెల్లూరులో జరిగిన ఒక సంఘటనను ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఒక హోటల్ నుంచి బయటకు వచ్చి కారులోకి వెళ్లే క్రమంలో ఒక్కసారిగా వందలాది మంది అభిమానులు అర్జున్ పైకి దూసుకువచ్చారట. తన చుట్టూ సెక్యూరిటీ సిబ్బంది ఉన్నప్పటికీ, జనం ఉత్సాహంలో వారిని పక్కకు తోసేసి అర్జున్ ను చుట్టుముట్టారు. ఆ తోపులాటలో ఆయన ఎంతో కష్టపడి కారులోకి ఎక్కి అక్కడి నుంచి బయటపడ్డారు. అభిమానులు ప్రేమతోనే వస్తారని తెలుసు కానీ, ఆ పరిస్థితి ఎంతో ఇబ్బంది కలిగించిందని అర్జున్ వ్యాఖ్యానించారు.సినిమాలతో పాటు అర్జున్ కు ఆధ్యాత్మికత అంటే ఎంతో ఇష్టం. ముఖ్యంగా ఆంజనేయ స్వామిపై ఆయనకు ఉన్న భక్తి అపారమైనది. ఆ భక్తితోనే ఆయన చెన్నై సమీపంలో ఒక భారీ హనుమాన్ ఆలయాన్ని నిర్మించారు. ఈ ఆలయంలో కూర్చున్న భంగిమలో ఉన్న స్వామివారి విగ్రహం అందరినీ ఆశ్చర్యపరుస్తుంది. ఇది ఏకంగా 32 అడుగుల ఎత్తు ఉండి, సుమారు 180 టన్నుల బరువు ఉంటుందని అర్జున్ తెలిపారు. విశేషం ఏమిటంటే, ఇది ఒకే ఒక శిల(ఏకశిల) నుంచి చెక్కిన విగ్రహం. ప్రపంచంలోనే అతిపెద్ద ఏకశిలా విగ్రహాల్లో ఒకటిగా దీనిని పేర్కొంటారు.17 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ.ఈ ఆలయ నిర్మాణం గురించి అర్జున్ మాట్లాడుతూ.. ఇది తన జీవితకాల కల అని చెప్పారు. 2006-2007 ప్రాంతంలో ఈ ఆలయ పనులను ప్రారంభించగా, పూర్తి కావడానికి ఏకంగా 17 సంవత్సరాలు పట్టిందట. విగ్రహం తయారీ నుంచి ఆలయ ప్రతిష్ఠాపన వరకు ప్రతి విషయంలో అర్జున్ స్వయంగా పర్యవేక్షించారు. ఆధ్యాత్మిక శాంతి కోసం ఆయన నిర్మించిన ఈ ఆలయం ఇప్పుడు భక్తులతో కళకళలాడుతోంది. నటుడిగా ఎంత బిజీగా ఉన్నా, తన సంపాదనలో కొంత భాగాన్ని ఇలాంటి మంచి కార్యక్రమాలకు వెచ్చించడం అర్జున్ ప్రత్యేకత.దర్శకుడిగా కొత్త ప్రయాణంప్రస్తుతం అర్జున్ తన దర్శకత్వంలో తెరకెక్కుతున్న "సీతా పయనం" సినిమా పనుల్లో బిజీగా ఉన్నారు. ఈ సినిమా ప్రమోషన్స్ లో భాగంగానే ఆయన తన వ్యక్తిగత విషయాలను పంచుకుంటున్నారు. కేవలం యాక్షన్ హీరోగానే కాకుండా, బాధ్యతాయుతమైన దర్శకుడిగా, భక్తుడిగా అర్జున్ తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును నిలబెట్టుకుంటున్నారు. ఆయన కెరీర్ లో ఈ కొత్త సినిమా మళ్ళీ సక్సెస్ ట్రాక్ ఎక్కిస్తుందని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. అభిమానుల గుండెల్లో యాక్షన్ కింగ్ గా ముద్ర వేసుకున్న అర్జున్.. భక్తి మార్గంలోనూ ఆదర్శంగా నిలుస్తున్నారు. నెల్లూరులో జరిగిన ఆ సంఘటన అభిమానులకు ఒక గుణపాఠం లాంటిది. హీరోలపై ప్రేమ ఉండాలి కానీ, అది వారి వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించకూడదనేది అందరూ గుర్తుంచుకోవాల్సిన విషయం.

# వాలంటైన్స్ వీక్ స్పెషల్

వాలంటైన్స్ వీక్ వచ్చేసింది. ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని ఈ వారం కొన్ని ఆసక్తికర సినిమాలు థియేటర్లలో సందడి చేయనున్నాయి.




విశ్వక్ సేన్ 'ఫంకీ'తో పాటు 'కపుల్ ఫ్రెండ్లీ', 1o1 ఆఫర్ అనే తెలుగు సినిమాలు సిల్వర్ స్క్రీన్ పై సందడి చేయనున్నాయి. అలానే సీతా పయనం, బూకి అనే డబ్బింగ్ చిత్రాలతో పాటు లవ్ స్టోరి, మనసంతా నువ్వే వంటి సినిమాలు రీ రిలీజ్ కానున్నాయి. మరోవైపు ఓటీటీల్లోనూ సుమారు 16 వరకు కొత్త చిత్రాలు స్ట్రీమింగ్‌కి రెడీ అయిపోయాయి. సంక్రాంతికి విడుదలై సూపర్ హిట్స్ అయిన చిరంజీవి 'మన శంకరవరప్రసాద్ గారు', నవీన్ పొలిశెట్టి 'అనగనగా ఒక రాజు' ఈ వీకెండ్ లోనే ఓటీటీలోకి అందుబాటులోకి రాబోతున్నాయి. వీటితో పాటు బేబీ గర్ల్ అనే మలయాళ డబ్బింగ్ మూవీ, ద కంజూరింగ్, ప్రిడేటర్ బ్యాడ్ ల్యాండ్ అనే హాలీవుడ్ డబ్బింగ్ సినిమాలు ఓటీటీలో స్ట్రీమింగ్ కానున్నాయి. మరి వాలంటైన్స్ వీక్ సందర్భంగా ఏ మూవీ ఏ ఓటీటీలో స్ట్రీమింగ్ కానుందో తెలుసుకుందాం రండి



# బండ్ల గణేశ్ సంకల్ప యాత్రలో హీరో విశ్వక్ సేన్

టాలీవుడ్ ప్రముఖ నిర్మాత, నటుడు బండ్ల గణేష్ తిరుమలకు పాదయాత్ర చేస్తున్న సంగతి తెలిసిందే. గత 20 రోజులుగా సాగుతున్న ఈ సంకల్ప యాత్ర లో హీరో విశ్వక్ సేన్ పాల్గొన్నాడు. బండ్ల గణేశ్ తో కలిసి కొద్ది దూరం నడిచాడు. గతంలో చంద్రబాబు జైలు నుంచి విడుదలైతే తిరుమలకు పాదయాత్ర చేస్తానని మొక్కుకున్నాడు నిర్మాత బండ్ల గణేశ్. ఇప్పుడు ఆ మొక్కుని నెరవేర్చుకునేం దుకు సంకల్పయాత్రను ప్రారంభించాడు.గతంలో చంద్రబాబు జైలు నుంచి విడుదలైతే తిరుమలకు పాదయాత్ర చేస్తానని మొక్కుకున్నాడు నిర్మాత బండ్ల గణేశ్. ఇప్పుడు ఆ మొక్కుని నెరవేర్చుకునేందుకు సంకల్పయాత్రను ప్రారంభించాడు. సుమారు 20 రోజుల క్రితం షాద్ నగర్ లో ప్రారంభమైన ఈ సంకల్ప యాత్ర ఇప్పటికే అలిపిరికి చేరుకుంది. కాగా ఈ యాత్రలో పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు కూడా పాల్గొంటున్నారు.సుమారు 20 రోజుల క్రితం షాద్ నగర్ లో ప్రారంభమైన ఈ సంకల్ప యాత్ర ఇప్పటికే అలిపిరికి చేరుకుంది. కాగా ఈ యాత్రలో పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు కూడా పాల్గొంటున్నారు. తాజాగా టాలీవుడ్ ప్రముఖ హీరో విశ్వక్ సేన్ బండ్లన్న సంకల్ప యాత్రలో పాల్గొన్నరు. బండ్ల గణేశ్ తో కలిసి కొద్ది దూరం నడిచాడు. ఇందుకు సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేశాడు బండ్ల గణేశ్.తాజాగా టాలీవుడ్ ప్రముఖ హీరో విశ్వక్ సేన్ బండ్లన్న సంకల్ప యాత్రలో పాల్గొన్నరు. బండ్ల గణేశ్ తో కలిసి కొద్ది దూరం నడిచాడు. ఇందుకు సంబంధిచిన ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేశాడు బండ్ల గణేశ్. 'నా సంకల్పయాత్రలో ఈ రోజు నాతో అడుగులు వేసిన తమ్ముడు విశ్వక్ సేన్ కు నా హృదయపూర్వక కృతజ్ఞతలు' అని ఈ సందర్భంగా బండ్ల గణేష్ ట్విట్టర్ లో రాసుకొచ్చాడు.'నా సంకల్పయాత్రలో ఈ రోజు నాతో అడుగులు వేసిన తమ్ముడు విశ్వక్ సేన్ కు నా హృదయపూర్వక కృతజ్ఞతలు' అని ఈ సందర్భంగా బండ్ల గణేష్ ట్విట్టర్ లో రాసుకొచ్చాడు. కాగా ఫంకీ సినిమా ప్రమోషన్లలో భాగంగా ప్రస్తుతం తిరుపతిలో ఉంటున్నాడు విశ్వక్ సేన్. ఇందులో భాగంగానే బండ్లగణేశ్ పాదయాత్రలో పాల్గొన్నాడు. కాగా ఫంకీ సినిమా ప్రమోషన్లలో భాగంగా ప్రస్తుతం తిరుపతిలో ఉంటున్నాడు విశ్వక్ సేన్. ఇందులో భాగంగానే బండ్లగణేశ్ పాదయాత్రలో పాల్గొన్నాడు.



ఒకప్పుడు ఆయన కేవలం టాలీవుడ్ కు మాత్రమే పరిమితమైన హీరో. కానీ 'పుష్ప'గా బాక్సాఫీస్ వద్ద తగ్గేదే లే అంటూ గర్జించిన తర్వాత, ఇప్పుడు ఆయన రేంజ్ ఖండాంతరాలు దాటిపోయింది. ఇప్పటికే జపాన్ బాక్సాఫీస్ వద్ద తన సత్తా చాటిన ఆ మెగా హీరో.. ఇప్పుడు ఇండియన్ సినిమా గర్వించదగ్గ ఒక అగ్ర దర్శకుడితో చేతులు కలపబోతున్నారు. ఇప్పటి వరకు ఆయన కేవలం తెలుగు డైరెక్టర్లతోనే పనిచేశారు. కానీ ఇప్పుడు తన రూట్ మార్చి కోలీవుడ్ నుంచి బాలీవుడ్ వరకు అందరినీ తన కంట్రోల్ లోకి తీసుకుంటున్నారు. అద్భుతమైన విజువల్స్, భారీ సెట్టింగ్స్, ప్రాణం పెట్టే డ్రామాతో సినిమాలు తీసే ఆ బాలీవుడ్ దర్శకుడు.. ఈ ఐకాన్ స్టార్ కోసం ఒక పవర్ ఫుల్ స్క్రిప్ట్ సిద్ధం చేశారట. ఈ కాంబినేషన్ సెట్ అయితే ఇండియన్ బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులు క్రియేట్ అవ్వడం ఖాయం. ఇంతకీ ఆ దర్శకుడు ఎవరు?బాలీవుడ్ గ్రాండ్ ఎంట్రీ.పుష్ప సినిమా తర్వాత అల్లు అర్జున్ పాన్ ఇండియా స్టార్ గా ఎదిగారు. ముఖ్యంగా హిందీ బెల్ట్ లో ఆయనకు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ప్రస్తుతం ఆయన వరుసగా భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. అయితే గత కొద్ది రోజులుగా అల్లు అర్జున్ బాలీవుడ్ లోకి నేరుగా ఎంట్రీ ఇస్తున్నారంటూ వార్తలు వినిపిస్తున్నాయి. బాలీవుడ్ లో విజువల్ వండర్లకు కేరాఫ్ అడ్రస్ గా మారిన దర్శకుడు సంజయ్ లీలా భన్సాలీ దర్శకత్వంలో అల్లు అర్జున్ తన మొదటి హిందీ సినిమా చేయబోతున్నట్లు ఇండస్ట్రీలో గట్టి సమాచారం వినిపిస్తోంది. ఈ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్‌కు సంబంధించిన స్క్రిప్ట్ కూడా ఇప్పటికే లాక్ అయిందని తెలుస్తోంది.సంజయ్ లీలా భన్సాలీ అంటేనే గ్రాండ్ విజువల్స్ కు మారుపేరు. భారీ స్కేల్, ఇంటెన్స్ డ్రామాతో కూడిన సినిమాలు తీయడంలో ఆయన సిద్ధహస్తులు. అలాంటి దర్శకుడు అల్లు అర్జున్ లాంటి ఎనర్జిటిక్ స్టార్ తో సినిమా చేస్తున్నారంటే అది ఏ రేంజ్ లో ఉంటుందో ఊహించుకోవచ్చు. ఈ సినిమా కోసం అల్లు అర్జున్ ఒక విభిన్నమైన లుక్ లో కనిపించబోతున్నారట. 'పుష్ప'తో బాలీవుడ్ ప్రేక్షకులను అలరించిన బన్నీ.. ఇప్పుడు నేరుగా హిందీ సినిమాతో అక్కడ తన మార్కెట్ ను మరింత విస్తరించుకోవాలని ప్లాన్ చేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ గురించి త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని సినీ వర్గాలు చెబుతున్నాయి.వరుస ప్రాజెక్టులు.అల్లు అర్జున్ ప్రస్తుతం కేవలం తెలుగు డైరెక్టర్లకే పరిమితం కాకుండా పరభాషా దర్శకులపై కూడా ఫోకస్ పెట్టారు. ప్రస్తుతం ఆయన తన 22వ సినిమాను తమిళ అగ్ర దర్శకుడు అట్లీ దర్శకత్వంలో చేస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. దీని తర్వాత కోలీవుడ్ మాస్ డైరెక్టర్ లోకేష్ కనకరాజు దర్శకత్వంలో తన 23వ సినిమా చేయబోతున్నట్లు తెలుస్తోంది. ఇలా వరుసగా తమిళ దర్శకులతో సినిమాలు అనౌన్స్ చేస్తున్న బన్నీ.. ఆ తర్వాత బాలీవుడ్ వైపు అడుగులు వేయబోతున్నారు.బాక్సాఫీస్ రికార్డుల వేట..అల్లు అర్జున్ బాలీవుడ్ ఎంట్రీ ఇస్తే ఆయన క్రేజ్ మరింత పెరుగుతుందని అభిమానులు ఆశిస్తున్నారు. ఇప్పటికే హిందీలో రూ. 800 కోట్ల వసూళ్లు సాధించిన ఘనత బన్నీకి ఉంది. ఇప్పుడు నేరుగా సంజయ్ లీలా భన్సాలీ వంటి దిగ్గజ దర్శకుడితో సినిమా చేస్తే అక్కడ ఆయన నంబర్ వన్ హీరోగా ఎదిగే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ మూవీ కనుక హిట్ అయితే మాత్రం బాలీవుడ్ లో కూడా అల్లు అర్జున్ రికార్డుల రారాజు అయిపోవడం ఖాయం. మరి ఈ భారీ విజువల్ వండర్ తో ఐకాన్ స్టార్ ఎలాంటి సంచలనాలు సృష్టిస్తారో చూడాలి. అల్లు అర్జున్ ఎంచుకుంటున్న దర్శకులను చూస్తుంటే ఆయన టార్గెట్ గ్లోబల్ లెవల్ లో ఉందని స్పష్టంగా అర్థమవుతోంది. అట్లీ, లోకేష్ కనకరాజు, ఆపై సంజయ్ లీలా భన్సాలీ.. ఇలా వరుసగా స్టార్ డైరెక్టర్లతో ఆయన చేయబోయే యుద్ధం టాలీవుడ్ కు గర్వకారణం.



# రూ.1300 కోట్ల వసూళ్లతో బాక్సాఫీస్ వద్ద విధ్వంసం

బాలీవుడ్ తెరపై ఎనర్జీకి కేరాఫ్ అడ్రస్ ఆయన. విభిన్నమైన పాత్రలతో ప్రేక్షకులను ఉర్రూతలూగించే ఆ హీరో.. ఇటీవలే బాక్సాఫీస్ వద్ద ఒక సునామీ సృష్టించారు. గతేడాది చివర్లో విడుదలైన ఆ సినిమా ఏకంగా వెయ్యి కోట్ల క్లబ్ లో చేరి బాలీవుడ్ రికార్డులను తిరగరాసింది. అయితే సక్సెస్ ఎంత వేగంగా వచ్చిందో, వివాదాలు కూడా అంతే వేగంగా ఆయనను చుట్టుముట్టాయి. షూటింగ్ సమయంలో ఆ స్టార్ హీరో ప్రవర్తన బాలేదని, నిర్మాతలను ఇబ్బంది పెడుతూ ఏకంగా మూడు కేరవాన్లు అడిగారనే వార్త ఇప్పుడు సోషల్ మీడియాలో సెన్సేషన్ సృష్టిస్తోంది. అసలు ఆ హీరో సెట్స్‌లో అంతగా ఎందుకు డిమాండ్ చేశారు? నిర్మాతలకు ఆయనకు మధ్య గొడవ జరిగిందా?వసూళ్లతో సంచలనంబాలీవుడ్ స్టార్ హీరో రణవీర్ సింగ్ గురించి ప్రత్యేకంగా పరిచయాలు అవసరం లేదు. ఇటీవలే ఆయన నటించిన 'ధురంధర్' బాక్సాఫీస్ వద్ద బిగ్గెస్ట్ హిట్టుగా నిలిచింది. ఆదిత్య ధర్ దర్శకత్వంలో భారీ యాక్షన్ చిత్రంగా వచ్చిన ఈ సినిమా.. 2025 డిసెంబర్ 5న విడుదలై ప్రపంచవ్యాప్తంగా ఏకంగా రూ. 1300 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. ఒకవైపు సినిమాపై విమర్శలు, బ్యాన్ చేయాలనే డిమాండ్లు వినిపించినా.. ప్రేక్షకులు మాత్రం బ్రహ్మరథం పట్టారు. ఈ సినిమా భారీ విజయం సాధించడంతో రణవీర్ సింగ్ క్రేజ్ ఒక్కసారిగా ఆకాశాన్ని తాకింది.కేరవాన్స్ వివాదం..ధురంధర్ సినిమా రెండు భాగాలుగా రాబోతున్న విషయం తెలిసిందే. మొదటి భాగం విడుదలైన కొద్ది రోజులకే సీక్వెల్ కూడా రెడీ అయిపోయింది. 'ధురంధర్: ది రివేంజ్' పేరుతో ఈ సినిమా మార్చిలో విడుదల కాబోతోంది. ఈ క్రమంలో రణవీర్ సింగ్ సెట్స్‌లో మూడు కేరవాన్లు కావాలని మారాం చేశారంటూ బాలీవుడ్ మీడియాలో ప్రచారం మొదలైంది. తన కోసం ఒకటి, తన వ్యక్తిగత సిబ్బంది కోసం మరో రెండు వానిటీ వ్యాన్లు అడిగారని వార్తలు వచ్చాయి. దీంతో నెటిజన్లు ఆయనను విమర్శించడం మొదలుపెట్టారు. వివాదంపై ధురంధర్ చిత్ర నిర్మాణ బృందంలోని ఒక కీలక సభ్యుడు స్పందిస్తూ అసలు నిజం బయటపెట్టారు. "బ్యాంకాక్‌లో షూటింగ్ చేసినప్పుడు మేము కేవలం ఒక వానిటీ వ్యాన్ మాత్రమే వాడాము. అది హీరో కోసం కేటాయించాం. మిగిలిన రెండు వానిటీ వ్యాన్లు కావు.. అవి కేవలం కార్లు

Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567